RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:83 WEDNESDAY ,SEPTEMBER 02,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :83 బుధవారం, సెప్టెంబర్ 02, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పాక్ ప్రధాని ముందే ఉగ్రవాదంపై మోదీ కీలక వ్యాఖ్యలు



- ఎస్‌సీఓ వేదికగా ఉగ్రవాదంపై మోదీ ప్రసంగం
- ఉగ్రవాదానికి డబుల్ స్టాండర్డ్స్ ఉండకూడదని స్పష్టీకరణ
- టెర్రరిజాన్ని విధానంగా వాడే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపు
- ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆయుధం కారాదని స్పష్టీకరణ
- పాక్ ప్రధాని షరీఫ్ సమక్షంలోనే మోదీ ఘాటు వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## సమస్యల పరిష్కారం కోసం సచివాలయంలోనూ ఉద్యోగులు ఆందోళన చేశారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: భోజన విరామ సమయంలో సచివాలయ గేటు వద్ద బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. పీఆర్‌సీ, డీఏ, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సీపీఎస్ రద్దు చేసి.. ఓపీఎస్ విధానం తేవాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.



## తెలంగాణ లో మరో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర నిర్ణయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ వాసులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మరో గుడ్‌న్యూస్ చెప్పారు. తెలంగాణలో మరో ఎయిర్ నిర్మాణానికి సిద్దమవుతున్నట్టు స్పష్టం చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాద్రి జిల్లాల్లో త్వరలో కొత్త ఎయిర్ పోర్టు నిర్మించాలను ఇందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మించే బాధ్యత తనదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రజల కోసం కచ్చితంగా విమానాశ్రయాన్ని నిర్మించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్టు ప్రతిపాదనకు సంబంధించి మిగతా2లో

## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు

### ఇక ఇక్కడే గ్లోబల్ విద్య

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు



తెలంగాణ పత్రిక : హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమి ంచింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైద రాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జా తీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని మిగతా2లో



## వెయ్యి రోజుల పాలన

### వెయ్యి కిలోల ఉల్లిగడ్డలు పంపిణీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజనాల శ్రీహరి వినూత్న కార్యక్రమం చేపట్టారు. వరంగల్ చౌరస్తాలో పేద ప్రజలకు 1000 కిలోల ఉల్లిగడ్డలను ఉచితంగా పంపిణీ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. కొందరు నేతలు వినూత్న కార్యక్రమాలతో చర్చగా నిలుస్తున్నారు. వరంగల్‌కు చెందిన ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెయ్యి రోజుల పాలనకు జ్ఞాపకంగా 1000 కిలోల ఉల్లిగడ్డలు ఉచితంగా పంపిణీ చేశాడు. పేదలకు వెయ్యి కిలోల ఉల్లి పంపిణీతో చర్చగా నిలిచారువరంగల్ రాజకీయాల్లో తనదైన శైలిలో నిలిచే సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి మిగతా2లో

## హైదరాబాద్ క్యూర్ పరిధిలో తొలివిడత ఇందిరమ్మఇళ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ పూర్తయింది



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇందిరమ్మ టవర్లలో ఫ్లాట్ల కోసం డ్రా ద్వారా 7 వేల 340 మందిని ఎంపిక చేశారు. క్షేత్రస్థాయి విచారణ, ఆధారాల పరిశీలన తర్వాతే ఫ్లాట్లు కేటాయించనున్నట్లు హౌసింగ్ బోర్డు స్పష్టంచేసింది. ముషీరాబాద్, చంద్రాయణగుట్ట, ఎల్ బీనగర్, గోషామహల్ నియోజకవర్గాల్లో దరఖాస్తుల గడువు ఈనెల మూడుతో ముగియనుంది.ల

## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట



- శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ కేసులో రంగనాథ్‌ను కమిషనర్‌గా తొలగించాలన్న సింగిల్ బెంచ్
- సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేసిన రంగనాథ్
- విచారణ చేపట్టి, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

2



## ఐటీ రంగంలో మళ్లీ భారీ నియామకాలు

తెలంగాణ పత్రిక హైదరాబాద్: భారత ఐటీ, టెక్నాలజీ ఉద్యోగ మార్కెట్‌లో మళ్లీ నియామకాల వేడి కనిపిస్తోంది. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డేటా, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నైపుణ్యాలు ఉన్న అభ్యర్థులకు అవకాశాలు పెరుగుతున్నాయి. టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే..ఏఐ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలపై అనిశ్చితి నెలకొన్నా.. భారత్‌లో మాత్రం ఐటీ నియామకాలు ఊపందుకున్నాయి. దాదాపు మూడేళ్లుగా కొత్త నియామకాల్లో కనిపించిన మందగమనం క్రమంగా తొలగిపోతోంది. టెక్నాలజీ దిగ్గజ సంస్థలు ఫ్రెషర్లతో పాటు అనుభవజ్ఞులను కూడా పెద్ద సంఖ్యలో నియమించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మిగతా2లో



## ఆరోగ్యశాఖలో మరో భారీ రిక్రూట్‌మెంట్.. 1,931 పోస్టులకు ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్

## ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు

- తన నియోజకవర్గానికి కేటాయించిన నిధుల్లో 94.1 శాతానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్న సంజయ్
- ఏకపక్ష నివేదికలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్య
- క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని హితవు



# హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..

హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

# పాక్ ప్రధాని ముందే ఉగ్రవాదంపై మోదీ కీలక వ్యాఖ్యలు

ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని విధానంగా ఉపయోగించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆయుధం కారాదని తేల్చి చెప్పారు. కిర్గిజిస్థాన్‌లోని బిష్కెక్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) రౌండ్‌టేబుల్ చర్చలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సహా పలువురు దేశాధినేతలు హాజరయ్యారు. ఉగ్రవాదం విషయంలో ఎలాంటి ద్వంద్వ వైఖరికి అవకాశం ఉండకూడదని మోదీ అన్నారు. ఈ తీవ్రమైన అంశంపై అన్ని దేశాలు ఒకే గొంతుతో మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ విధానంలో భాగంగా ఉపయోగించే దేశాలతో పాటు ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు కూడా గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. అంతకుముందు ఎస్‌సీఓ నేతలు అధికారిక గ్రూప్ ఫొటోకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కొద్దిసేపు మాట్లాడారు. రెండు రోజుల సదస్సు సందర్భంగా మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అయితే షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. 26వ ఎస్‌సీఓ సదస్సులో 10 సభ్య దేశాలతో పాటు 15 భాగస్వామ్య దేశాలు, రెండు పరిశీలక దేశాలు పాల్గొంటున్నాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తున్నారు.

# హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. రంగనాథ్‌ను కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, లోతుకుంట గ్రామంలోని సర్వే నెంబర్లు 1, 2లలో ఉన్న సుమారు 40 ఎకరాల భూమిలో ఈ నెల 17న అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఈ చర్యను సవాలు చేస్తూ శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా గతంలో సింగిల్ జడ్జి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించే అధికారులు చట్టబద్ధమైన పాలనకు ప్రమాదకరమని, అలాంటి వ్యక్తులు బాధ్యతా యుతమైన పదవుల్లో కొనసాగకూడదని సింగిల్ జడ్జి అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో 9,290 కోర్టు ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉండగా, కేవలం ఏడాదిన్నర కాలంలోనే ఒక్క రంగనాథ్‌పైనే 63 కేసులు నమోదు కావడం అసాధారణమని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఆయనను హైడ్రా కమిష నర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రంగనాథ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తాజాగా డివిజన్ బెంచ్ ఆ తీర్పును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు

ఈ మేరకు తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1 శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి ప్రజావసరాల కోసం గత మూడేళ్లలో 627 ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపగా, వాటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.

# ఐటీ రంగంలో మళ్లీ భారీ నియామకాలు..

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** భారత ఐటీ, టెక్నాలజీ ఉద్యోగ మార్కెట్‌లో మళ్లీ నియామకాల వేడి కనిపిస్తోంది. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డేటా, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నైపుణ్యాలు ఉన్న అభ్యర్థులకు అవకాశాలు పెరుగుతున్నాయి. టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే..ఏఐ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలపై అనిశ్చితి నెలకొన్నా.. భారత్‌లో మాత్రం ఐటీ నియామకాలు ఊపందుకున్నాయి. దాదాపు మూడేళ్లుగా కొత్త నియామకాల్లో కనిపించిన మందగమనం క్రమంగా తొలగిపోతోంది. టెక్నాలజీ దిగ్గజ సంస్థలు ఫ్రెషర్లతో పాటు అనుభవజ్ఞులను కూడా పెద్ద సంఖ్యలో నియమించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐటీ, టెక్నాలజీ సంబంధిత విభాగాల్లో 1.50 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు పరిశ్రమ వర్గాల అంచనా

**ఏఐ నైపుణ్యాలకు భారీ డిమాండ్**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ వంటి విభాగాల్లో నైపుణ్యం ఉన్న వారికి కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. అనుభవం, నైపుణ్యం, సంస్థను బట్టి కొన్ని ప్రత్యేక పోస్టులకు ఏడాదికి రూ.50 లక్షల వరకు వేతన ప్యాకేజీలు లభించే అవకాశం ఉంది

గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, అమెజాన్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏఐ, డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ నిపుణులను నియమించుకుంటున్నాయి. ఈ విభాగాల్లో వార్షిక వేతనాలు సుమారు రూ.12 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉండే అవకాశాలున్నాయిఏఐ నైపుణ్యాలకు భారీ డిమాండ్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ వంటి విభాగాల్లో నైపుణ్యం ఉన్న వారికి కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. అనుభవం, నైపుణ్యం, సంస్థను బట్టి కొన్ని ప్రత్యేక పోస్టులకు ఏడాదికి రూ.50 లక్షల వరకు వేతన ప్యాకేజీలు లభించే అవకాశం ఉంది

గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, అమెజాన్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏఐ, డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ నిపుణులను నియమించుకుంటున్నాయి. ఈ విభాగాల్లో వార్షిక వేతనాలు సుమారు రూ.12 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉండే అవకాశాలున్నాయిఫ్రెషర్లకు కూడా అవకాశాలు

ఇప్పటివరకు అనుభవజ్ఞులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ఐటీ సంస్థలు ఇప్పుడు ఫ్రెషర్ల నియామకాలపై కూడా దృష్టి పెడుతున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, క్యాప్‌జెమినీ, యాక్సెంచర్, డెలాయిట్, జెన్‌ప్యాక్ట్ తదితర సంస్థల్లో కొత్త ఉద్యోగాల అవకాశాలు పెరుగుతున్నాయి. బీఈ, బీటెక్, ఎంసీఏతో పాటు బీసీఏ, బీకామ్, బీబీఏ, బీఎస్సీ, ఎమ్మెస్సీ వంటి కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు కూడా పలు విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి

ఫ్రెషర్లకు సంస్థను బట్టి సుమారు రూ.3.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వార్షిక ప్యాకేజీలు లభించే అవకాశం ఉంది. 2024లో విద్యాభ్యాసం పూర్తి చేసిన అభ్యర్థులను కూడా కొన్ని సంస్థలు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు.

**క్లౌడ్, సైబర్ సెక్యూరిటీకి డిమాండ్**

ఏఐతో పాటు క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డెవ్ఆప్స్, సైట్ రిలయబిలిటీ ఇంజినీరింగ్ వంటి విభాగాల్లోనూ నియామకాలు వేగం పుంజుకున్నాయి. అమెజాన్, ఐబీఎం, ఒరాకిల్, సిస్కో, డెలాయిట్ వంటి సంస్థలు క్లౌడ్ ఆర్కిటెక్ట్, డెవ్ఆప్స్ ఇంజినీర్, సైట్ రిలయబిలిటీ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేస్తున్నాయి. వీటిలో అనుభవాన్ని బట్టి సుమారు రూ.14 లక్షల నుంచి రూ.38 లక్షల వరకు వార్షిక ప్యాకేజీలు ఉండొచ్చు.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లోనూ జోరు**

సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విభాగంలో ఫుల్‌స్టాక్, బ్యాకెండ్, జావా, గో, నోడ్, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ నిపుణులకు డిమాండ్ కొనసాగుతోంది. ఎస్ఏపీ, సేల్స్‌ఫోర్స్, అడోబ్, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలు ఈ విభాగాల్లో నియామకాలు చేపడుతున్నాయి. అర్హత, అనుభవాన్ని బట్టి రూ.10 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు వార్షిక వేతనాలు అందే అవకాశాలున్నాయి.బ్యాంకింగ్, ఫైనాన్స్‌లోనూ ఉద్యోగాల వెల్లువ ఐటీకి మాత్రమే ఈ నియామకాలు పరిమితం కాలేదు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లోనూ టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాలకు డిమాండ్ పెరిగింది. జేపీ మోర్గాన్ చేజ్, గోల్డ్‌మన్ శాక్స్, హెచ్ఎస్‌బీసీ, మోర్గాన్ స్టాన్లీ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, మాస్టర్‌కార్డ్ వంటి సంస్థలు సైబర్ సెక్యూరిటీ, రిస్క్ అనలిటిక్స్, ఫైనాన్స్ సాఫ్ట్‌వేర్, డిజిటల్ బ్యాంకింగ్, కాంప్లయన్స్ అనలిటిక్స్ వంటి విభాగాల్లో నిపుణులను తీసుకుంటున్నాయి.

**హెల్త్‌కేర్, ఆటో, ఇంజినీరింగ్‌లోనూ అవకాశాలు**

హెల్త్‌కేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లోనూ డిజిటల్ టెక్నాలజీ వినియోగం పెరుగుతోంది. క్లినికల్ డేటా అనలిటిక్స్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, హెల్త్‌కేర్ డేటా ఇంజినీరింగ్, డిజిటల్ హెల్త్ వంటి విభాగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. అదే సమయంలో బోయింగ్, మెర్సిడెస్ బెంజ్, బాష్, సీమెన్స్, క్యాటర్‌పిల్లర్ వంటి సంస్థలు ఏవియానిక్స్, ఫ్లైట్ సిస్టమ్స్, ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐఓటీ, డిజిటల్ ట్విన్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ వంటి విభాగాల్లో ఇంజినీరింగ్ నిపుణులను నియమించుకుంటున్నాయి.

**గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల విస్తరణ**

భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేగంగా విస్తరిస్తుండటం కూడా ఉద్యోగాల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారుతోంది. కొత్త టెక్నాలజీ ప్రాజెక్టులు, క్లౌడ్ సేవలు, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి కార్యకలాపాలను భారత్‌కు తీసుకురావడంతో నిపుణుల అవసరం పెరుగుతోంది.

**ఏఏ ఉద్యోగాలకు ఎంత వేతనం?**

ఏఐ/ఎంఎల్ ఇంజినీర్, డేటా సైంటిస్ట్, జనరేటివ్ ఏఐ స్పెషలిస్ట్ పోస్టులకు సుమారు రూ.12--60 లక్షలు

క్లౌడ్ ఆర్కిటెక్ట్, డెవ్ఆప్స్, సైట్ రిలయబిలిటీ ఇంజినీర్ పోస్టులకు రూ.14--38 లక్షలు

ఫుల్‌స్టాక్ డెవలపర్, బ్యాకెండ్ ఇంజినీర్, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ పోస్టులకు రూ.10--45 లక్షలు

సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్, ఎథికల్ హ్యాకర్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ పోస్టులకు రూ.12--35 లక్షలు

టెక్నికల్ ప్రొడక్ట్ మేనేజర్, బిజినెస్ అనలిస్ట్, ఎజైల్ కోచ్ పోస్టులకు రూ.15--45 లక్షలు

మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్, రిస్క్ అనలిస్ట్ తదితర పోస్టులకు రూ.15--50 లక్షలు వరకు ప్యాకేజీలు ఉండే అవకాశం ఉంది.

**ఫ్రెషర్ల నుంచి అనుభవజ్ఞుల వరకు..**

మొత్తంగా చూస్తే భారత ఐటీ, టెక్నాలజీ ఉద్యోగ మార్కెట్‌లో మళ్లీ నియామకాల వేడి కనిపిస్తోంది. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డేటా, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నైపుణ్యాలు ఉన్న అభ్యర్థులకు అవకాశాలు పెరుగుతున్నాయి. టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే వారికి ఈ నియా

## ఆరోగ్యశాఖలో మరో భారీ రిక్రూట్‌మెంట్..

## 1,931 పోస్టులకు ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్

తెలంగాణ ఆరోగ్యశాఖలో మరో భారీ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 1,931 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను అధికారులు విడుదల చేశారు. అభ్యర్థులను 1:1.25 నిష్పత్తిలో షార్ట్‌లిస్ట్ చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేశారు. షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులకు సెప్టెంబర్ 16వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ వెంగళ్‌రావునగర్ లోని IIFHWలో ఈ ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. నిర్ణీత తేదీల్లో వెరిఫికేషన్‌కు హాజరు కాలేని అభ్యర్థులకు సెప్టెంబర్ 28వ తేదీన మరో అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను తీసుకురావాల్సి ఉంటుంది. విద్యార్హతలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించను న్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఫైనల్ మెరిట్ లిస్ట్‌తో పాటు సెలక్షన్ లిస్ట్‌ను విడుదల చేయనున్నారు. గత రెండున్నరేళ్లలో తెలంగాణ ఆరోగ్యశా ఖలో 15 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కొనసాగిస్తోంది. ప్రస్తుతం మరో 2 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా కొనసాగుతోంది. 1,931 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌లో చోటు దక్కిన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు, అవసరమైన ధ్రువపత్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాణ లో మరో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర నిర్ణయం.!

తెలంగాణ వాసులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మరో గుడ్‌న్యూస్ చెప్పారు. తెలంగాణలో మరో ఎయిర్ నిర్మాణానికి సిద్ధమవుతున్నట్టు స్పష్టం చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాద్రి జిల్లాల్లో త్వరలో కొత్త ఎయిర్ పోర్టు నిర్మించాలను ఇందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మించే బాధ్యత తనదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రజల కోసం కచ్చితంగా విమానాశ్రయాన్ని నిర్మించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్టు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుందని ఆయన వెల్లడించారు

**కేంద్ర మంత్రితో తుమ్మల భేటీ**

భద్రాచలం-కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో భేటీ అయ్యారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా మరో నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు కేంద్ర మంత్రికి వివరించారు.కొత్తగా గుర్తించిన స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతో పాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యా సాధ్యాలను కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న క్షేత్రస్థాయిలో పరిశీలి ంచనుందని.. ఈ బృందం అందించే నివేదిక అనుకూలంగా వచ్చిన తర్వాత, కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం కేం ద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చొరవ చూపిన కేంద్ర మంత్రి రామ్మో హన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వెయ్యి రోజుల పాలన..

## వెయ్యి కిలోల ఉల్లిగడ్డలు పంపిణీ.!

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజనాల శ్రీహరి వినూత్న కార్యక్రమం చేపట్టారు. వరంగల్ చౌరస్తాలో పేద ప్రజలకు 1000 కిలోల ఉల్లిగడ్డలను ఉచితంగా పంపిణీ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. కొందరు నేతలు వినూత్న కార్యక్రమాలతో చర్చగా నిలుస్తున్నారు. వరంగల్‌కు చెందిన ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెయ్యి రోజుల పాలనకు జ్ఞాపకంగా 1000 కిలోల ఉల్లిగడ్డలు ఉచితంగా పంపిణీ చేశాడు. పేదలకు వెయ్యి కిలోల ఉల్లి పంపిణీతో చర్చగా నిలిచారువరంగల్ రాజకీయాల్లో తనదైన శైలిలో నిలిచే సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి రేవంత్ సర్కార్ వెయ్యిరోజుల పాలన జ్ఞాపకంగా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చేపట్టారు. విభిన్న కార్యక్రమాలతో వార్తల్లో నిలిచే ఆయన వెయ్యిరోజుల పాలనను వెయ్యి కిలోల ఉల్లిగడ్డల రూపంలో ప్రజలకు తెలిపారు. వెయ్యి రోజుల మైలురాయిని పురస్కరించుకొని వరంగల్ చౌరస్తాలో పేద ప్రజలకు 1000 కిలోల ఉల్లిగడ్డలను ఉచితంగా పంపిణీ చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న సమయంలో సామాన్యుడికి ఈ పంపిణీ ఎంతో ఊరటనిచ్చింది..ఈ సందర్భంగా రాజనాల శ్రీహరి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభీష్టానికి అనుగుణంగా పాలన సాగిస్తోందని అన్నారు.. 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పేద ప్రజల సంక్షేమానికి అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేయడం అభినందనీయమన్నారు. వెయ్యి రోజుల పాలన ప్రజలకు వివరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో విరుద్ధ కార్యక్రమాలు చేస్తున్నారు.. కానీ వరంగల్ లో రాజనాల శ్రీహరి చేసిన ఉల్లిగడ్డల పంపిణీ ఇప్పుడు జనంలో చర్చగా మారింది. ఉల్లి కోసం సామాన్యులు బారులు తీరడం స్థానికంగా అందరి దృష్టిని ఆకట్టుకుంది.

# కైలాస్ మనోసరోవర్ యాత్ర పూర్తి చేసుకుని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక.

కైలాస్ మానోసరోవర్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి, హైదరాబాద్ - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో మాట్లాడుతూ..... హైదరాబాదులోని ఎమ్మెస్ రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 31 మంది ఈ యాత్రకు వెళ్లినట్లు తెలిపారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు యాత్రకు వచ్చారని అయితే భగవంతుని ఆశీస్సులతో తమ బృందం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాత్ర పూర్తి చేసుకుని తిరిగి వచ్చిందని ఆయన అన్నారు. నేపాల్ లో విధ్వంసం - వెంట్రుక వాసిలో తప్పిన ప్రమాదం నేపాల్లో బీభత్సం సృష్టించిన క్యూరాక్ ప్రరంగత ప్రాంతాన్ని తాము ముందుగానే సందర్శించుకుని బయటపడ్డామని డాక్టర్ సతీష్ తెలిపారు. కైలాస పర్వతం చుట్టూ ప్రదక్షణలు చేసే



సమయంలో త్రిశూల్ నదిలో ఒక్కసారిగా ఉప్పెన రావడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు అక్కడే ఉన్న చైనాకు సంబంధించిన ఇమిగ్రేషన్ సెంటర్కు వెళ్లిన వారంతా ప్రాణాపాయంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. లాగ్ టర్న్ గ్లైరూన్ కొల జిల్లాశయం కొట్టేకోషి నది త్రిశూల్ నదిలోకి బురద రాళ్లు భారీగా రావడంతో అక్కడున్న పెద్దపెద్ద భవనాలు పేక మేడల్లా కూలీ ప్రళయంలో కొట్టుకుపోయాయని వివరించారు. నేపాల్ ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం ఈ ప్రళయంలో 350 మందికి పైగా మృతి చెందారని మరో 1600 మంది ఆచూకీ తెలియడం లేదని ఆయన తెలిపారు. వందల మంది ప్రాణాలు కోల్పోగా వేలమంది ప్రళయంలో కొట్టుకుపోయారని అన్నారు. ప్రస్తుతం నేపాల్ ప్రభుత్వం అక్కడున్న ఇండియన్ ఎంబసీ అహర్నిశలు పనిచేస్తున్నాయని భారతీయులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడంతో పాటు ప్రాణాలతో ఉన్న భారతీయులను సదేశానికి తీసుకువచ్చేందుకు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాయని డాక్టర్ సతీష్ రెడ్డి తెలిపారు. ప్రళయంలో మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరారు. సతీష్ రెడ్డి దంపతులకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కుటుంబ సభ్యులు స్నేహితులు ఘన స్వాగతం పలికారు..

# దిలావర్ పూర్ ఎస్సై కి సన్మానించిన కాల్వ గ్రామ నూతన విడిసి సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతన విడిసి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది నూతన విడిసి సభ్యులను ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం దిలావర్ పూర్ ఎస్సైని కాల్వ గ్రామం నూతన విడిసి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో దిలావర్ పూర్ ఎస్సై పద్వాల్ రవీందర్ మాట్లాడుతూ కాల్వ గ్రామం తో పాటు దిలావర్ పూర్ మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో అన్ని గ్రామాలలో అనేక వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అనేక వినాయక విగ్రహాలు కాకుండా విడిసి ఆధ్వర్యంలో ఒక్క వినాయకుని ఏర్పాటుచేసి గ్రామస్తులు అంతా కలిసిమెలిసి ఆ యొక్క వినాయకుని నిమజ్జనం చేయాలని తెలిపారు ఈ యొక్క విషయం వేరే వారిని ఉద్దేశించి కాకుండా అందరూ కలిసి ఒకటే వినాయకుని ఏర్పాటు







చేసుకుంటే మనకు ఖర్చు కూడా తక్కువగా వస్తుందని ఆయన తెలిపారు అంతేకాకుండా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు మరియు పిల్లల కోసం లైబ్రరీలో పుస్తకాలు ఏర్పాటు చేయడం ఎవరైనా గ్రామంలో బీద కుటుంబానికి ఆపదలో ఉన్న వారికి వెంటనే వీడీసీ వారు ఆదుకోవాలని కూడా ఆయన తెలిపారు అంతేకాకుండా మన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం ఏదైనా మంచి పని లాంటి చేసి వీడిసి సభ్యులు మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ మంద సాయంధర్ వైస్ చైర్మన్ ఉజరం మహేష్ క్యాషియర్ ముష్టి లక్ష్మణ్ చింతపండు నరసయ్య తోకల నవీన్ సతీష్ భోజన్న పాకల రాజు గంగ ప్రసాద్ చారి దమ్మ మహేష్ ప్రసాద్ మొగిలి నర్సారెడ్డి అంగూర్ మహేందర్ గొల్ల మల్లేష్ పెయింటర్ నవీన్ పి నరసయ్య గొల్ల సుదర్శన్ ఇప్ప రాము భూక ప్రశాంత్ వడ్డే చిన్నయ్య కామెంట్ల బోయన్న సాకలి శంకర్ రేకుల నరసయ్య చిట్టి గౌడ్ దూదేకుల మొగులాన ఈదరగంటి రాజు మంగలి నితిన్ తదితరులు పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణే మా డిమాండ్

-ఉద్యోగుల భవిష్యత్‌కు భరోసా.. ఓపీఎస్ అమలు చేయాలి

-పీఆర్సీ, డీఏలతో పాటు ఓపీఎస్ అమలు చేయాలి

బొంరాస్‌పేట్ సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)ను అమలు చేయాలని జీపీఓ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిగేరి రాజు డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర టీజీ జేఏసీ పిలుపు మేరకు సోమవారం బొంరాస్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మలిగేరి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచినా జీవితాంతం పెన్షన్ పొందే విధానం ఉన్నప్పుడు, 30--40 ఏళ్లపాటు ప్రభుత్వానికి సేవలందించే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనంతరం పెన్షన్ లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఓపీఎస్, పీఆర్సీ అమలుతో పాటు పెండింగ్ డీఏలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చాంద్ పాషా, ఆర్ఐ శిరీష, జీపీఓలు శ్రీనివాస్, సాయిలు, శ్రీకాంత్, వెంకటయ్య, మోతిచందర్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, నర్సింహులు, కార్తీక్, రవి, శ్రీనివాస్, జగదీశ్వరి, నాగజ్యోతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- మహా అన్నదానం

ఆత్మకూర్: సెప్టెంబర్ 01, (తెలంగాణ పత్రిక):

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నియోజకవర్గ, మండల యువజన కాంగ్రెస్ నేతలు, సేవాదళ్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఆత్మకూరు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకుముందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, జిల్లా నాయకులు కమలాపురం రమేష్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల అధ్యక్షులు తనుగుల సందీప్ తదితరులు ఆత్మకూరు శివాలయం, వేణుగోపాలస్వామి



ఆలయాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతుల పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న రేవూరి ప్రకాష్ రెడ్డికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మంత్రి పదవి లభించి, నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషికి భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముద్దం సాంబయ్య, బోరిగం స్వామి, మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, మాజీ పీఎస్‌సీహెచ్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు చిమ్మని దేవరాజ్, రేవూరి జయపాల్ రెడ్డి, తాళ్ల కిరణ్, కంది కమలాకర్ రెడ్డి, సంగె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం పట్టణంలో GO: 76ను వెంటనే అమలు చేయాలి

-బీజేపీ నిరసన దీక్ష



కొత్తగూడెం: సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం పట్టణంలో GO: 76 ను వెంటనే అమలు చేసి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం బస్టాండ్ వద్ద ఈ నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కొత్తగూడెం పట్టణంలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న +ూ: 76 అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను అందించడంలో జాప్యం జరుగుతోందని, వెంటనే +ూను అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇప్పటికైనా స్పందించాలని హితవు పలికారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మొద్దు నిద్రలో ఉన్న ఎమ్మెల్యే వెంటనే మేల్కొని నియోజకవర్గ అభివృద్ధిపై, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ముందుగా సొంత నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించిన తర్వాత ఢిల్లీలో బీజేపీపై పోరాటాలు చేయాలని పట్టణ అధ్యక్షులు శీలం విద్యాసాగర్ ఎమ్మెల్యేకు సూచించారు. ఈ నిరసన దీక్షలో జిల్లా నాయకులు సీతారాముల నాయక్, ఆకుల నాగేశ్వరరావు గౌడ్, పోనిశెట్టి వెంకటేశ్వర్లు, నోముల రమేష్, రాయుడు నాగేశ్వరరావు, కనుకుంట్ల రాజమౌళి, నరసింహారావు, మహిళా నాయకురాళ్లు భూక్యా పూర్ణ, బొందుగుల యామిని తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తానూర్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆధునిక భద్రత ప్రమాణాలతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్ పాటిల్ లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ ఫారుక్, జిపివోలు తేజ,రవి, వార్డు సభ్యులు, రేషన్ డీలర్, ఆత్మ డైరెక్టర్ ఖాదర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పోశెట్టి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన





తానూర్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ సుదర్శన్ అన్నారు. మంగళవారం తానూర్ మండలంలోని బోల్సా లో డ్రీమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, సంస్థ ప్రతినిధి కాసు దత్తు, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సయ్యద్ ఖాదర్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 01



ఉద్యోగుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సయ్యద్ ఖాదర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఖాదర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ముఖ్యంగా పిఆర్సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల కోసం హెల్త్ స్కీమ్,హెల్త్ కార్డులను త్వరగా అందించాలని కోరారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సయ్యద్ ఖాదర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఏబీవీపీ నిరసన

-ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 01

కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 12 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు అందకపోవడంతో ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.ఈ క్రమంలో పోలీసులు అక్కడికి చేరుకుని నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.దీంతో క్యాంప్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, నాయకులు శివరాం చరణ్, శివ, భరద్వాజ్ నరసింహ, ప్రణీత్,సాయి, శ్రీశైలం, పవన్, శివ, ఆదిత్య, మోహన్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని రెవెన్యూ అధికారుల నిరసన




కల్వకుర్తి ప్రతినిధి (తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 01.

టీజీఇ జేఏసీ పిలుపుమేరకు సెప్టెంబర్ 01 రోజును సీపీఎస్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్దించాలని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు మధ్యాహ్న భోజనం అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ కార్తీక్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అలీ, గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, మండల గిర్దవర్ శంకర్, నిర్మల దేవి, ఎంపీఎస్ఓ అర్చన,కిషన్ ప్రసాద్, ఆంజనేయులు, సిద్దయ్య, శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్ రమేష్ కార్యాలయ సిబ్బంది గణేష్, మల్లేష్, మధు, సోహెబ్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి







-జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

-ఎస్సీ ఎస్టీ కాలనీలో అభివృద్ధికి సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి

-ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను నియామకాల పదోన్నతుల్లో తప్పనిసరిగా అమలు చేయాలి

-ఎస్సీ ప్రాంతాలకు 15 శాతం ఎస్టీ ప్రాంతాలకు 10 శాతం నిధుల కేటాయించాలి

జగిత్యాల, సెప్టెంబర్ 01(తెలంగాణ పత్రిక):

ఎస్సీ ఎస్టీల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయం తో పని చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లతతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఎస్సీ ఎస్టీల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు అంతర్ కుల వివాహ ప్రోత్సాహకాలు పీఎం అజయ్ పథకం అట్రాసిటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు మున్సిపల్ కార్మికులకు బీమా 2బీహెచ్‌కే ఇళ్లు పీఎం విశ్వకర్మ అంగన్‌వాడీ కేంద్రాలు పీహెచ్‌సీలు ఎస్సీ ఎస్టీ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలో ఎలాంటి జాప్యం లేకుండ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకాలకు సంబంధించిన పెండింగ్ నిధులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఎంత పరిహారం అందించారు ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారనే వివరాలతో సమగ్ర నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ ఎస్టీ లబ్ధిదారుల వివరాలు సమర్పించాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా సమర్పించాలని కమిషన్ చైర్మన్ సూచించారు. ఎస్‌డీఎఫ్ సీడీపీ ఎం.పీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేసే సమయంలో ఎస్సీ ఎస్టీ కాలనీలు గ్రామాలకు అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి 15 శాతం ఎస్టీ ప్రాంతాల అభివృద్ధికి 10 శాతం నిధులు కేటాయించేలా చూడాలని తెలిపారు. కేటాయించిన నిధులతో పనులు సక్రమంగా చేపట్టకపోతే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**2,500 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను సద్వినియోగం చేయాలి**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సుమారు 2,500 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ కాలనీల్లో మంచి రహదారులు డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ నిధులతో చేపట్టాల్సిన పనులకు అవసరమైన అంచనాలను ఆర్అండ్‌బీ పంచాయతీ రాజ్ ఈఈలు సిద్ధం చేసి సమర్పించాలని నిధులను సక్రమంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు.

**నియామకాలు పదోన్నతుల్లో రిజర్వేషన్లు తప్పనిసరి**

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల సమయంలో కూడ రిజర్వేషన్ రోస్టర్‌ను తప్పనిసరిగా పాటించాలని కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. పదోన్నతుల్లో కూడ రోస్టర్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మూడు పట్టణ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల్లో పెద్ద సంఖ్యలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన వారు ఉన్నందున వారికి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో రూ.30 లక్షల బీమా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు కూడా ఎస్.బి.ఐ బ్యాంక్ ద్వారా బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.

**అట్రాసిటీ కేసుల్లో శిక్షల శాతం పెంచాలి**

ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీకి పాల్పడే వారికి చట్టంపై భయం కలిగేలా చర్యలు తీసుకోవాలని అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు విచారణను సమర్థవంతంగా నిర్వహించి శిక్షల శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రాల్లో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను క్రమం తప్పకుండ నిర్వహించాలని తహసీల్దార్లు ఎస్ఐలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. అట్రాసిటీ బాధితులకు 2బీహెచ్‌కే ఇళ్లు ఎస్సీ ఎస్టీ హత్య, అత్యాచార కేసుల్లో బాధిత కుటుంబాలకు 2 బీహెచ్‌కే ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ సూచించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఈ విధానం అమలు చేస్తున్నామని దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ తరహా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లత మాట్లాడుతూ జిల్లాలో 85 కులాంతర వివాహ ప్రోత్సాహక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు సంబంధించి సుమారు రూ.2.42 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పీఎం అజయ్ పథకం కింద 144 యూనిట్లు గ్రౌండింగ్ కాగా మరో 30 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద 317 యూనిట్ల లక్ష్యానికి గాను 219 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, ఆర్డీవోలు, డిఎస్పీలు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోరు మోటర్ బిగించిన ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ

చేగుంట సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)





మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ భవనం కమిటీ హాల్ ఆవరణలో మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్, పేదల పెన్నిధి మహమ్మద్ రఫీ సొంత నిధులతో బోరు వేయించడంతో పాటు మోటర్ ను దింపించారు. మంగళవారం రోజు బోరు మోటర్ ను ప్రారంభించిన అనంతరం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు కోరిక మేరకు వారికి బోరు మోటర్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేగంపేట జగదీశ్వర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ సంఘ సభ్యులు మాజీ సర్పంచ్ నాగభూషణం, వాడు సభ్యులు నీల నరసింహులు నీలా బిక్షపతి కత్తుల రాజు, మల్లేశం, రాములు గడ్డ చంద్రం, నాగరాజు గడీల రాజు ,అక్కల మహేష్ ,మల్లేశం యాదగిరి వంశీ , స్వామి శ్రీకాంత్ ఎల్లం రాములు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

-కుళ్ళిన వంట సామగ్రిపై క్యాటరింగ్ అసిస్టెంట్‌పై తీవ్ర ఆగ్రహం

-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

కొత్తగూడెం (రామవరం): సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని భవనాలు, వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, ఆర్.ఓ.ఆర్ ప్లాంట్లతో పాటు పాఠశాల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 480 మంది (240 మంది బాలికలు, 240 మంది బాలురు) విద్యార్థుల వసతి, విద్యా సౌకర్యాలపై పాఠశాల ఇన్‌ఛార్జ్ మున్సిపల్ ప్రశంజీత్ భూసాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో 23 మంది రెగ్యులర్, 12 మంది అవుట్‌సోర్సింగ్ టీచింగ్ సిబ్బంది, ఐదుగురు నాన్-టీచింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. ప్రిన్సిపాల్ ఏ. విజయ గత నెల ఆగస్టు 17 నుంచి సెలవులో ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలి డైనింగ్ హాల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థుల కోసం వండిన అన్నం, పప్పు, సాంబార్, రసం, పెరుగు, కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు. వంట మనుషులు, హెల్పర్లతో మాట్లాడి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నిత్యం నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. క్యాటరింగ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసే సమయంలో నిల్వ ఉన్న బెల్లం కుళ్ళిపోయి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ అంకిత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన క్యాటరింగ్ అసిస్టెంట్ మంగీలాల్‌ను హెచ్చరిస్తూ, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమస్యల వినతి తనిఖీ సందర్భంగా పాఠశాల వాచ్‌మెన్ సుజాత సెక్యూరిటీ రూమ్ లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పాఠశాలకు వెళ్లే రోడ్లు, అంతర్గత రోడ్ల దుస్థితిపై విద్యార్థులు, ఉపాధ్యాయులు కలెక్టర్‌కు విన్నవించి రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, రెవెన్యూ సిబ్బంది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఉద్యానవన పంటలపై దృష్టి పెట్టాలి

-పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి.వి రమణ

ముధోల్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



ఉద్యానవన పంటల సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి.వి రమణ అన్నారు. మంగళవారం ముధోల్ మండలంలోని తరోడ, విట్టోలి గ్రామాల్లో బిందు సేద్యం పరికరాలు, ఆయిల్ ఫామ్ పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటలు, పూలు తదితర ఉద్యానవన పంటలను సాగు చేయడం ద్వారా వ్యవసాయంలో అదనపు ఆదాయం పొందవ చ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టి రైతులకు 90 శాతం, బిసి రైతులకు 80 శాతం, ఓసి రైతులకు 70 శాతం డ్రిప్పు సబ్సిడీని అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 2వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసి రూ 6 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. రైతులు తమ నేల స్వభావం, నీటి లభ్యత, మార్కె ట్ డిమాండ్‌ను పరిశీలించి అనుకూలమైన ఉద్యానవన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచిం చారు. ఆధునిక సాగు పద్ధతులు, డ్రిప్ సేద్యం, సేంద్రియ ఎరువుల వినియోగంతో పంట దిగుబడిని పెంచు కోవచ్చని పేర్కొన్నారు. ఉద్యానవన పంటల సాగుకు ప్రభు త్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. మార్కెట్ అవకాశాలను ముందుగా నే గుర్తించి పంటల సాగు చేపడితే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈయన వెంట డివిజన్ ఉద్యానవన అధికారి జావిద్ పాషా, విస్తీర్ణాధికారి మోహిని మియా, ఆయిల్ ఫామ్ ఏరియా మేనేజర్ ఆకాష్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

# జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేసి, శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి

-పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శిజబ్బార్

కామారెడ్డి, సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన శక్తి పాలసీ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను విలీనం చేస్తూ జారీ చేసిన జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్. అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ సాంకేతిక విద్యా వ్యవస్థను శక్తి పాలసీలో విలీనం చేసి, ఐటిఐలతో కలపడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలల స్వయం ప్రతిపత్తిని కాపాడాల్సింది పోయి, కేవలం మార్కెట్ ఆధారిత చౌక కార్మిక శక్తిని తయారు చేసే కేంద్రాలుగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తెచ్చిన జీవో 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి (ఎస్ బి టేట్)ని స్వతంత్ర శాఖగా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల కాక సుమారు 14 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి ఉద్యోగం చేసుకోవడానికి సర్టిఫికెట్స్ తీసుకోవడానికి కాలేజీలకు వెళ్తే కాలేజ్ యాజమాన్యం ఫీజు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడం జరుగుతోంది దాని వలన విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్స్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాశీ. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు చక్కెర కిరోసిన్ పంపిణీ చేయాలి

-శివ సాయి మండల వినియోగదారుల సంఘం ప్రతినిధుల డిమాండ్

కామారెడ్డి ,సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా లో లోని రేషన్ వినియోగదారులకు సన్న బియ్యంతో పాటు చక్కెర, కిరోసిన్లను సబ్సిడీపై ప్రభుత్వం పంపిణీ చేయాలని దోమకొండ మండల వినియోగదారుల అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం స్థానిక డిప్యూటీ తాసిల్దార్ బిక్షపతి కి వినతిపత్రం అందజేశారు. గతంలో రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు హిరోషిన్ చక్కెర గోధుమలు పామాయిల్ సబ్సిడీలపై పంపిణీ చేసేవారు .ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక చక్కని నలభై రూపాయల కేజీ ఉన్న చక్కెర ఒకేసారి 80 రూపాయలకు పెరగడంతో ఉదయం చాయో పాలు తాగలేని పరిస్థితిలో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రేషన్ షాపులో ద్వారా సన్న బియ్యంతో పాటు చక్కెర కిరోసిన్ గోధుమలు సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేయాలని వారు కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు బండారు శంకర్ ఉపాధ్యక్షులు జంగం చంద్రమౌళి కార్యదర్శి బొమ్మెర బాలయ్య, కోశాధికారి సామల లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు వల్కాటి నరేష్, సాప విజయ్,

# సేవా స్ఫూర్తితో ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

- మల్లికాంబ మనోవికాస కేంద్రంలో చిన్నారులతో కేక్ కట్ చేసి అన్నదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

- పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుమాదాసి శ్రీధర్

ఆత్మకూర్: సెప్టెంబర్ 01, (తెలంగాణ పత్రిక):





పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆత్మకూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పొడ్చన్‌పల్లిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ పంచమ వార్షికోత్సవం



-పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

-కంటారెడ్డి తిరుపతిరెడ్డి

పాపన్నపేట,సెప్టెంబర్ 01(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుకమాత (ఎల్లమ్మ తల్లి) దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన విలేకరులతో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం నాయకులను అభినందించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తిమ్మయ గారి గురుమూర్తి గౌడ్,శ్రీనాథ్‌రావు,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి,కొండల్ రెడ్డి, శ్రీనివాస్,పవిత్ర దుర్గయ్య, రఘు,ప్రభుగౌడ్, పాపయ్య,వినయ్ దేవయ్య,దేవరెడ్డి,గోపాల్, లింగం,దుర్గయ్య, యేసులు,కృష్ణ,నరేష్, ప్రశాంత్,నవీన్,శివ, వెంకట్,ముజ్జు,ఇమ్రాన్ గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



# కోటగిరిలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు ఆవిష్కరణ

-కాంగ్రెస్ 420 మోసాలపై ప్రజల్లోకి వెళ్లాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపు



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని బి.ఆర్.ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ అన్నారు. మంగళవారం కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఆవిష్కరించారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు వారం రోజులపాటు మండలంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ మోసపూరిత హామీలపై వివరిస్తూ ప్రజలకు ఎంత మేరకు బాకీ పడ్డారు అవగాహన కల్పించాలి అని అన్నారు. మూడు సంవత్సరాలు పరిపాలన ముగిసింది అని ప్రజలకు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు మోరే కిషన్ శంకర్ గౌడ్ మిషన్ పాషా మసూద్ గంగా ప్రసాద్ గౌడ్ మోరే గౌతమ్ గగన్ కమ్మరి మంజునాథ్ వడ్ల శ్రీనివాస్ గుడి సాబ్ ఆకుల విట్టల్ పుప్కల సాయిలు మస్కుల దత్తు బజార్ రఘువీర్ మేత్రీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యులకు ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించిన కామారెడ్డి ఎమ్మెల్యే





కామారెడ్డి, సెప్టెంబర్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యులకు గతంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ రోజు 25 వ వార్డు పరిధిలోని ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో వారికి ప్లాటు పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్ మాట్లాడుతూ యూనియన్ లోని సభ్యులు సంఘటితంగా ఉండాలనే ఉద్దేశంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఖాళీ జాగా ఇప్పియడంతో పాటు భవన నిర్మాణానికి కూడా తన వంతు సహాయం చేస్తానని మాట ఇచ్చాడని అన్నారు. అందరూ సమానమే అనే భావన రావాలని ఎవరికి ఏ అవసరం ఉన్నా యూనియన్ సభ్యులు సంఘటితంగా ఉండాలని అన్నారు.

# రైతులు ఫారం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-డిఆర్డివో విజయలక్ష్మి

ముధోల్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఫారం ఫండ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవా లని డిఆర్డివో విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు సాగు చేస్తున్న ఫారం ఫండ్ ను ఆమె పరిశీలించి మాట్లాడారు.ఈ పథకం ద్వారా చేపల పెంపకం, పౌల్ట్రీ తదితర అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపా రు.రైతులకు అవసరమైన సహకారం, అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అర్హులైన రై తులు పథకం వివరాలను తెలుసుకుని అందుబాటులో ఉన్న ప్రయోజనాలను పొందాలన్నారు.ముధోల్ మండలంలో ఇప్పటి వరకు 26 మంది రైతులు ఫారం ఫండ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. తక్కువ వ్యవసాయ భూమిలో ఫారం ఫండ్ చేసుకున్నట్ల యితే అధిక లాభాలను పొందవచ్చు న్నారు. ఆసక్తిగల రైతులు ఈ పథ కాలను సద్వినియోగం చేసుకోవాల ని ఆమె కోరారు. డిఆర్డివో వెంట ఎంపీడీవో లవ కుమార్, ఏపీవో శిరీష రెడ్డి, ఏపీఎం గురు చరణ్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు.

## యువకుని అదృశ్యం.. కేసు నమోదు



ముధోల్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని కోలి గల్లి కి చెందిన సాయిలు (27) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ మంగళవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నుండి సాయిలు కని పించకపోవడంతో కుటుంబీకులు బంధువులు, స్నేహితులను అడగగా ఆచూకీ లభ్యం కాలేదు.దీంతో మంగళవారం పోలీస్ స్టేషన్ లో అదృశ్యమైనట్లు కుటుంబీకులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే 8712659539 నెంబర్ కు సంప్రదించగలరు.

## తాళ సప్తమి వేడుకలు ప్రారంభం



తానూర్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని విఠలేశ్వరుని ఆలయంలో తాళ సప్తమి వేడుకలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలు వారం రోజులపాటు కొనసాగుతాయని, ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సప్తమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్య సామర్థ్యాలు పెంపొందించాలి



తానూర్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఈవో డి.భోజన్న అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (హరిజనవాడ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, మధ్యాహ్న భోజనం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఆయన వెంట ఎంఈఓ నరేందర్ తదితరులు ఉన్నారు.

## మంగపేటలో బీజేపీ నిరసన



మంగపేట, సెప్టెంబర్,01(తెలంగాణ పత్రిక)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ మంగళవారం మంగపేట మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుడు ఎడ్లపల్లి సాయిరాం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ జిల్లా కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్లా రాంకి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తోందని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును అక్రమంగా అరెస్టు చేయడం అనైతిక చర్య అని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో విఫలమై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అంటే ప్రజలను మోసం చేయడమేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్, బి.గోపాలకృష్ణ, కర్రి శ్రీనివాసరావు, గూడ యాదగిరి, ఇస్లావత్ శివకుమార్, దిద్ది రమేష్, గోమాస సావిత్రి, కోలా నరసింహారావు, పోదెం సుధాకర్, కల్తీ రాంబాబు, మడి రమేష్, చుంచు రంజిత్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి







**-జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

ఐ.డీ.ఓ.సీ సమావేశపు హాలులో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్ల పై సమావేశం ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కార్యాలయంలోని సమావేశపు హాలులో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక,ఐ.టీ.సీ, సింగరేణి, ఎక్సైజ్, విద్యుత్,ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో, అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. భద్రాద్రి జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలియజేసారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను కోరారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలన్నారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని పేర్కొన్నారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ..గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని తెలిపారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ,డీ.ఆర్.ఓ పద్మావతి,డీ.టీ.ఓ వెంకట రమణ,జిల్లా ఇంచార్జ్ ఎక్సైజ్ ఈ.ఎస్ జానయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ మహేంద్ర, కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ సుజాత,ఐటీసీ,సింగరేణి సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యెర్రా కామేష్, సభ్యులు దారా రమేష్, లక్ష్మణ్,వందనపు శ్రీధర్,మహేష్,సుజాత,విజయలక్ష్మి, యాకయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ



**-కొత్తగూడెం విమానాశ్రయ కలకు రెక్కలు.**
**-సెప్టెంబరు 7న క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం.**
**-నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలపై లోతైన అధ్యయనం.**
**-నివేదిక అనుకూలిస్తే తక్షణమే తదుపరి చర్యలు.**
**-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రన్‌వే నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా, పారిశ్రామిక, పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

**గత అడ్డంకులు కొత్త ఆశలు.**

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం, రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

**ఢిల్లీ వేదికగా కీలక భేటీ.**

ఈ పరిణామాలపై మంగళవారం న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను, స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

**మైత్రి పునాదిగా విజ్ఞప్తి.**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తనకున్న చిరకాల మైత్రిని కూడా మంత్రి తుమ్మల గుర్తుచేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత నేత ఎర్రన్నాయుడుతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని, అలాగే జిల్లా ప్రజలకు విమానాశ్రయం వల్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర మంత్రికి సవివరంగా వివరించారు. “భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు” అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**మరో రెండు ప్రతిపాదనలపైనా కదలిక.**

రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయ ప్రతిపాదనలపైనా కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల అంశంపై సెప్టెంబరు 2న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్నిబట్టి రాష్ట్రవ్యాప్తంగా విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక సానుకూలంగా వస్తే భద్రాద్రి కొత్తగూడెం గగనతలంలో విమానం రెక్కలు విప్పే రోజు ఎంతో దూరంలో లేదన్న ఆశాభావం జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది.



# వెయ్యి రోజుల పాలన.. వెయ్యేండ్లు గుర్తుండేలా

-ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా ప్రజా ప్రభుత్వం పాలన

-పీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు, సెప్టెంబర్ 1(తెలంగాణ పత్రిక):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వెయ్యేండ్లు గుర్తుండేవిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వేళ్తోందని పీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం నంగునూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను సేవకులుగా కాకుండా పాలకులుగా భాఉంచి పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం కావడంతో రాష్ట్ర ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు.



**మాటల్లో కాదు.. మార్పులో కనిపించే పాలన**

ప్రజా ప్రభుత్వ పాలన మాటలకు పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో కనిపించే మార్పుతో ప్రజలకు అనుభూతి కలిగిస్తోందని యాదగిరి అన్నారు. హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా వాటిని ఆచరణలోకి తీసుకు రావడమే ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పుకు బాటలు వేస్తున్నాయని తెలిపారు.

**ప్రజల కన్నీళ్లు తుడిచే భరోసా**

ప్రతి కుటుంబంలో సంతోషం, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని యాదగిరి అన్నారు. రేపటి తరాల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుండటాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

**వెయ్యి రోజులు కాదు.. వెయ్యేండ్లు చెప్పుకునే పాలన**

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ పాలనను వెయ్యి రోజులకే పరిమితం చేయకుండా వెయ్యేండ్లు గొప్పగా చెప్పుకునేలా ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని దేవులపల్లి యాదగిరి అన్నారు. “అధికారం కోసం కాదు.. ప్రజల కోసం. మాటల్లో కాదు.. మార్పులో కనిపించే పాలన. హామీల్లో కాదు.. ఆచరణలో కనిపించే నిబద్ధత. ప్రజల కన్నీళ్లను తుడిచే భరోసా.. ప్రతి కుటుంబ జీవితంలో కనిపించే మార్పు.. ఇదే ప్రజా పాలన” అని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఎత్తోండ సొసైటీ నామినేటెడ్ చైర్మన్ గా సోమశేఖర్ రావు కు ఎన్నుకోవాలి

-ఐదు గ్రామాలు రైతులు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం

-సొసైటీకి పూర్వ వైభవం తీసుకురావాలని రైతుల కోరిక

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1.

కొత్త సోమశేఖర్‌రావును ఎత్తోండ ప్రాథమిక సహకార సంఘానికి నామినేటెడ్ చైర్మన్‌గా ఎన్ను కోవాలని ఐదు గ్రామాల రైతులు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఐదు గ్రామాలకు చెందిన రైతులందరూ ఆశిస్తున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ....ఆయన గతంలో సంఘానికి చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన కాలంలో సహకార సంఘం అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఆయన చైర్మన్ గా నియమితులైనచో సంఘం కొరకు అభివృద్ధికి కృషి చేస్తారని మాజీ చైర్మన్ సోమశేఖర్‌రావును పలువురు రైతులు కొనియాడారు. సోమశేఖర్ రావు సమావేశంలో మాట్లాడుతూ..... గత కొంత కాలం పాటుగా సంఘానికి చైర్మన్గా చేసిన వ్యక్తులు సొసైటీని 22 కోట్లు నష్టల్లో పోయే విధంగా పాలన కొనసాగించారన్నారు. . సంఘాన్ని అభివృద్ధి బాటలో నడపాల్సిన బాధ్యత ఐదు గ్రామాల రైతులకు సంఘానికి నియమితులైన సభ్యులకు ఉంటుందన్నారు. తప్పులు జరిగిన ప్రశ్నించే వ్యక్తులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఐదు గ్రామాల రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంఘానికి అభివృద్ధి చేస్తూ పాలన సాగిస్తానని తెలిపారు.అవకాశం కల్పిస్తే సొసైటీని అభివృద్ధి చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తానని అన్నారు. సొసైటీకి గతంలో ఉన్న అభివృద్ధిని తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తా అన్నారు.





రైతుల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ ఎరువులను రైతులకు సరిపడా ఉంచుతానని భరోసా ఇచ్చారు. పారదర్శకంగా పాలన కొనసాగింస్తున్నారు.రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా పని చేస్తు రైతులకు అభివృద్ధి దిశగా తీసుకెళ్తాన్నారు. సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేసి, రైతులకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు నష్టాలను అధిగమించి లాభాల బాటలో సంఘానికి ఉంచే విధంగా కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు దేశాయ్ మీర్జాపూర్ చిన్న సాయన్న అరుణ్ సాయిలు కుమార్,సూరిబాబు,భాస్కర్,దేవేందర్,సహకార సంఘ పరిధిలో ఉన్న ఐదు గ్రామాలకు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుడి చెమటలో కళను చూసిన ఆర్టిస్ట్.. వెంకన్న

-హైదరాబాద్ గ్యాలరీని చేరిన తోపుచర్ల కుర్రాడి ప్రతిభ!

మాడ్గులపల్లి//నల్గొండ// సెప్టెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-

కుంచె పట్టిన ప్రతిసారీ ఓ కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించే మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన యువ చిత్రకారుడు చంటి ఆర్టిస్ట్ గా పేరుగాంచిన వల్లపుదాసు వెంకన్న మరోసారి తన ప్రతిభను చాటుకున్నాడు. ప్రముఖ సాగంటీస్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి"కళాయజ్ఞం మినీ" ఆర్ట్ కాంపిటీషన్ లో వెంకన్న కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. ఈ పోటీ నిబంధనల ప్రకారం 14రోజుల వ్యవధిలో 7విభిన్న చిత్రాలు గీయాల్సిఉంటుంది. వెంకన్న గీసిన ఏడు చిత్రాలలో బొగ్గు గనిలో శ్రమిస్తున్న సింగరేణి కార్మికుని చిత్రం అత్యంత ఆకర్షణీయంగా నిలిచి, హైదరాబాద్ లోని ప్రఖ్యాత నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శనకు ఎంపికైంది. ఆగస్టు 30న హైదరాబాద్ లో జరిగిన ఈ చిత్ర ప్రదర్శనలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన కళాకారుల చిత్రాలు ప్రదర్శించబడగా వెంకన్న చిత్రానికి ప్రత్యేక ప్రశంసలు లభించాయి. ఈ సందర్భం గా చిత్రకారుడు వెంకన్న మాట్లాడుతూ “సింగరేణి కార్మికుడి కష్టాన్ని ఆ చెమటలోని గొప్పతనాన్ని నా బొమ్మలో చూపించాలనుకున్నాను. నా ప్రయత్నం ఫలించి గ్యాలరీకి ఎంపిక కావడంతో పాటు అవార్డు రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. నన్ను ఎంతగానో ప్రోత్సహించి ఈ వేదిక కల్పించిన సాగంటీస్ ఆర్ట్ అకాడమీ నిర్వాహకురాలు సాగంటి మంజుల కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. చిన్న పల్లెటూరు నుండి వచ్చి, పెద్ద గ్యాలరీలో తన చిత్రాన్ని నిలిపిన వెంకన్న ప్రస్థానం నేటి యువ కళా కారులకు ఎంతో స్ఫూర్తిదాయకం. చంటి ఆర్టిస్ట్ చిత్రకారుడు వల్లపుదాసు వెంకన్న చిత్రకళా ప్రదర్శనలో తనకు తానే సాటి అన్న చందంగా అద్భుతాలు సృష్టిస్తూ తోపుచర్ల గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయమని యూనుస్ సామాజిక సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ మౌలాలి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆర్టిస్టు చంటిని పలువురు అభినందించారు.






## 20 రోజుల్లో 139 మొబైల్ ఫోన్లు రికవరీ

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి, సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మొబైల్ ఫోన్ పోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. మొబైల్ ఫోన్ల రికవరీకి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసి నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్‌ఎస్ఐ బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రతినెలా సగటున 150కుపైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తోందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కేవలం 20 రోజుల్లోనే రూ.23 లక్షల విలువైన 139 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు రూ.1.81 కోట్ల విలువైన 1,133 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. గత ఏడాది సైతం రూ.3 కోట్ల విలువైన 1,834 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి జిల్లాలో ఇప్పటివరకు 5,414 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు రూ.8.66 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఎస్పీ అభినందించారు. ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిమ్ కార్డును బ్లాక్ చేయాలని, అనంతరం సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో ఐ ఎం ఈ ఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎస్పీ సూచించారు. పోయిన ఫోన్‌ను దుర్వినియోగం చేసి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున అనుమానాస్పద కాల్స్, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

## చందంపేటలో సిసి రోడ్ల పనులు ప్రారంభించిన

-సర్పంచ్ నాయినిప్రవీణ్ కుమార్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1

చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామాభివృద్ధి కోసం గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా గాంధీ విగ్రహం నుండి పెద్దమ్మ గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ మంగళవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చందంపేట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఏ సమస్య ఉన్న తన దృష్టి తీసుకొస్తే ఎంతటి సమస్యలైనా పాలకవర్గం గ్రామ ప్రజల సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహులు, సెక్రటరీ సంతోష్ కుమార్, పాలకవర్గం సభ్యులు, లావణ్య, స్వామి, భూపాల్, రామకృష్ణ, నరేష్, గ్రామ పెద్దలు పొచ గౌడ్, గణేష్ గౌడ్ ,పెంట స్వామి,స్వామి, యాదగిరి, రమేష్, నాగరాజు, సిద్ధ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

-రెడ్డిలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

-జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణా రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెడ్డి లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు పట్టణ రెడ్డి సంఘం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసుకున్న రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు హాజరైనారు. అనంతరం ఆయా గ్రామాల రెడ్డి సంఘ అధ్యక్షులు, సభ్యులతో కలిసి రెడ్ల నిరసన దీక్ష పోస్టరును ఆవిష్కరించి వారు మాట్లాడారు. రెడ్ల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం తమను విస్మరిస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రాష్ట్రములో అన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రెడ్డి కార్పోరేషన్ ఇప్పటికి ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు ఈడబ్ల్యూఎస్ అన్ని విభాగాలలో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చూపాలన్నారు. బాధిత రైతు కుటుంబాలకు ఆర్థిక అండగా నిలువనున్న రైతు బీమా పథకం ను ప్రభుత్వం కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. రెడ్ల సమస్యలన్నీ పరిష్కారం చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం 7 తారీఖున అసెంబ్లీలో నెరవేర్చుకోవాలన్నారు. లేని యెడల 8వ తేదీన ఇందిరా పార్క్ వద్ద భారీ సంఖ్యలో రెడ్ల నిరసన దీక్ష చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు చేస్తామన్నారు.





అనంతరం జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డిని ఆయా గ్రామాల అధ్యక్షులు సన్మానించారు. ఈకార్యక్రమంలో పట్టణ రెడ్డి సంఘ అధ్యక్షుడు గడ్డమీది ప్రసాద్ రెడ్డి, జిల్లా సభ్యులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, సభ్యులు కామిడి సంజీవ రెడ్డి, దేవరెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కిష్టా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## యువకుని అదృశ్యం.. కేసు నమోదు

ముధోల్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని కోలి గల్లి కి చెందిన సప్పుటోళ్ల విజయ్ (27) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ మంగళవారం తెలిపా రు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నుండి సాయిలు కని పించకపోవడంతో కుటుంబీకులు బంధువులు, స్నేహితులను అడగగా ఆచూకీ లభ్యం కాలేదు.దీంతో మంగళవారం పోలీస్ స్టేషన్ లో అదృశ్యమైనట్లు కుటుంబీకులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే 8712659539 నెంబర్ కు సంప్రదించగలరు.

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి

-నల్ల బ్యాడ్జీలతో నిరసన



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1

చిన్నశంకరంపేట: టీజీ ఈజేఏసీ పిలుపు మేరకు తపస్ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదూరు, గజగట్లపల్లి, పాఠశాల లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో నిర్వహించిన ఈ నిరసనలో ఉపాధ్యాయులు పాల్గొని పెన్షన్ విధానంలో తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం ఆంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సీపీఎస్‌పై పునరాలోచన చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు,లక్ష్మి, ప్రమోద్, శ్రీనివాస్, శివకుమార్, శ్రవణ్,నరేష్, జరీనా, పవన్,రాజు, దశరథం, ఉమాకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.గాలయ్య,కె. రమేష్,మం.కవిత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీ చేరికలు

-పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ఇన్చార్జి మాసన్నగారి బాలయ్య.

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01



స్థానిక యువత రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు గాను యువత ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామానికి చెందిన ఈర్నాల ఈశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. వీరికి తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆందోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ మసన్నగారి బాలయ్య నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో అందరినీ కలుపుకుపోతూ ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని అన్నారు. కల్వకుంట్ల కవిత నాయకత్వ మార్గదర్శకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, సమన్వయమే ధ్యేయంగా సాగుతున్నామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సుధాకర్, ఈర్నాల ఈశ్వర్, పెంటా రమేష్, చాకలి కిష్టయ్య, చాకలి మొగులయ్య, కాదులూరు భాస్కర్, బోయిని లక్ష్మీనారాయణ, సత్తయ్య, సోమయ్య, బాచారం మల్లేశం,రవి, తదితరులు పాల్గొన్నారు

## సర్కార్ బాయ్ మూవీలో తాగుబోతు క్యారెక్టర్ గా గడ్డం మైపాల్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1



చిన్నశంకరంపేట: చిన్న సినిమాల మూవీ లో తన లైఫ్ క్యారెక్టర్ గా అంచలంచలుగా ఎదిగిన యువకుని దీనగాత. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన గడ్డం మైపాల్ సినిమా రంగంలో పనిచేయాలని చిన్నప్పటినుండి కలలుగనేవాడు. ఇతను పదవ తరగతి చదివి సినీ రంగంలో నటన చేయాలని ఆసక్తితో హైదరాబాద్ కు వెళ్లాడు. అయితే సినిమా మూవీలో ఛాన్స్ దొరికేసరికి చిన్న చిన్న పాత్రలు సన్నివేశాలు చేస్తూ, అనుకున్న ఆశయం నెరవేర్చారు.సినిమా మీద దృష్టి పెట్టి ఆ సినిమానే లైఫ్ అనుకోని సినిమా కోసమే ప్రయత్నాలు చేస్తూ చాలా రోజుల నుంచి ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొని ఈ మధ్య కొన్ని చిన్న చిన్న సినిమాల్లో "కొబ్బరిమట్ట", "లింగ నాన్న' నేను నా బాయ్ ఫ్రెండ్" మెన్షన్ హౌస్ మల్లేష్ "కళింగ టు ఏడు తరాల యుద్ధం" రాజమాత దేవి మూవీ కొత్తగా వస్తున్న మూవీ గౌరీ అండ్ ఇప్పుడు "సర్కారు బాయ్" మూవీ చేస్తున్నారు. ఇందులో సర్కార్ బాయ్ తాగుబోతు క్యారెక్టర్ పాత లో పనిచేస్తున్నాడు. మూవీలో 1985 సంవత్సరం లో అప్పటి సాంప్రదాయాల్లో ఏ విధంగా ఉండే ఇలా ఉండే అనేదాన్ని సారాంశంగా తీసుకొని ఒకప్పుడుసర్కారు బాయికాడ నీళ్లకు ఇబ్బంది ఏ విధంగా ఉండేది అనే సారాంశాన్ని తీసుకొని డైరెక్టర్ కు వచ్చిన ఆలోచన ప్రకారం అప్పుడు అంటరానితనం, ఎక్కువగా ఉండేది. కాబట్టి అప్పటి రోజుల్లో జరిగేవి మూవీ చేస్తే ఎలా ఉంటుందని ఆలోచన చేసి ఈ మూవీని ఎంచుకోవడం జరిగిందని తెలిపారు . అంచలంచలుగా ఎదిగిన మైపాల్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు దీనిలో డైరెక్టర్ లారా కో డైరెక్టర్ లక్ష్మణ్ ప్రొడ్యూసర్ పర్వుల్ రాంరెడ్డి ఎక్స్క్యూటివ్ ప్రొడ్యూసర్ మోహన్ బైరాగే కెమెరామెన్ అమర్ ప్రొడక్షన్ మేనేజర్ మధు అండ్ అలాగే ఆర్టిస్టులు హీరో శ్రీరామ్ నిమ్మల పొడి అండ్ హీరోయిన్ వర్షిక బాహుబలి ప్రభాకర్ నాగ మహేష్ చలాకి చంటి పాలమూరు దేవరాజు అజయ్ గడ్డం మైపాల్ జ్యోతి సప్ప ఇంకా పెద్దవాళ్లు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మలతో పాలిటెక్నిక్ ఉద్యోగుల వినూత్న నిరసన







-పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయొద్దని డిమాండ్

-16వ రోజు భోజన విరామ నిరసనలో ఉద్యోగుల ఆందోళన

సంగునూరు, సెప్టెంబర్ 1(తెలంగాణ పత్రిక):

రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. మంగళవారం 16వ రోజు భోజన విరామ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మలు పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ నిరసన వ్యక్తం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మలను నిరసన కార్యక్రమానికి వేదికగా చేసుకుని ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు.

**విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే ప్రమాదం**

పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో కలపడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు పాలిటెక్నిక్ విద్య అందుబాటులో ఉండటం ఎంతో ప్రయోజనకరంగా ఉందని చెప్పారు. ప్రస్తుత విధానంలో మార్పులు చేస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుకునే అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. దశాబ్దాలుగా విద్యార్థులకు నైపుణ్యాలను అందిస్తున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలని, కోరారు. విలీనం వంటి నిర్ణయాలతో దాని స్వతంత్రతను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు.

**ఉద్యోగుల ఆందోళనకు ప్రభుత్వం స్పందించాలి**

తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఉద్యోగులు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాలిటెక్నిక్ ఐక్య కార్యాచరణ సమితి సహాధ్యక్షులు బూరం అభినవ్, రాజు, పాతూరి శ్రీనివాసరెడ్డి, రాజేశ్ రామకృష్ణ, రాజమౌళి, విజయ్‌కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, సంతోష్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి తదితరులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నీళ్ల పేరుతో తెలంగాణ సెంటిమెంట్ ను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్న బిఆర్ఎస్

-టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి// సెప్టెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల్లో ఒక్క చుక్క నష్టం జరిగినా ప్రశ్నించాల్సిందే. తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుల పోగుల సైదులు గౌడ్ అన్నారు కానీ కృష్ణా జలాలు 150 టీఎంసీ ల నీరు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయింది అని ఆరోపణలతో తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకునే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గారూఆ 150టీఎంసీ ల లెక్క ఎక్కడిది ఏ తేదీ నుంచి ఏ తేదీ వరకు ఎంత నీరు వెళ్లింది? ఏ ప్రాజెక్టు ద్వారా ఎన్ని టీఎంసీ లు వెళ్లాయి కె ఆర్ ఎం బి అధికారిక లెక్కలు చూపించాలని లేకపోతే తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నది మీ ప్రభుత్వమే. ఆ పదేళ్లలో కృష్ణా జలాల్లో తెలంగాణకు శాశ్వతమైన, స్పష్టమైన నీటి వాటాను ఎందుకు సాధించలేకపో యారన్నారు ఎస్ ఎల్ బి సి ని ఎందుకు పూర్తి చేయలేక పోయారన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ చివరి ఆయకట్టు రైతులకు ప్రతి సంవత్సరం భరోసాగా నీరు అందే శాశ్వత వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు అని అన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు అవసరమైన నీటి హక్కులను మీ పాలనలోనే ఎందుకు పూర్తిగా సాధించలేకపోయారు ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు నాయుడు మీద విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కరువు ప్రాంతాల ప్రజలకు నీరు అందితే మనకు అభ్యంతరం లేదు కానీ తెలంగాణకు చట్టబద్ధంగా రావాల్సిన ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోవద్దు దీనిపై తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ప్రశ్నిస్తారు అన్నారు. జగదీశ్ రెడ్డి 150 టీఎంసీ లు అంటున్నారు. లెక్కలు లేకుంటే తెలుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

## జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కామారెడ్డి, సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు గత నెల 30 న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించబడింది కాగా సంఘ సభ్యుల సూచన మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకునే నిమిత్తం సోమవారం జిల్లాలోని అన్ని 24మండలాల అధ్యక్షులు కార్యదర్శుల, మూడు పట్టణాల అధ్యక్ష కార్యదర్శులు, మూడు డివిజన్ అధ్యక్షుల సమక్షంలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ ఏకగ్రీవానికి అంగీకరించినందున జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఈ మూడు పోస్టులకు గాను 24 మండలాలకు గాను 22 మండలాల అధ్యక్ష కార్యదర్శులు బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, పట్టణాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు మొత్తం 39 మంది సభ్యులతో రహస్యంగా అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. వారందరూ తెలియజేసిన అభిప్రాయాలు మేరకు జిల్లా అధ్యక్షులుగా సిరిగాద లక్ష్మీ నర్సింహులు , ప్రధాన కార్యదర్శిగా బొమ్మరి రాజయ్య, కోశాధికారిగా సబ్బని ధర్మపురి, గార్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల కమిటీ ప్రకటించింది. ఈ కమిటీలు మిగతా కార్యవర్గ సభ్యులను వివిధ మండలాల నుండి తెలియజేసిన అభిప్రాయాలతో జిల్లా కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించనైనది. ఈ ఎన్నికల నిర్వహణ కమిటీలో కన్వీనర్ గా గోనెల జగన్నాథం అడ్వకేట్, కోకన్వీనర్ గా క్యాతం సిద్ధరాములు అడ్వకేట్, మరో ఒక కన్వీనర్ గరదాసు గోవర్ధన్, సభ్యులు పీవీ నరసింహం రిటైర్డ్ ప్రిన్సిపల్, నందాల రామచంద్రం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బాన్సువాడ, జజ్జరి మాణిక్యం రిటైర్డ్ ఉపాధ్యాయుడు, శంకర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు, గూడూరు గంగయ్య,బోడ సత్యనారాయణ రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా





ఈ సమావేశంలో గత కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరన్ నరసయ్య సర్పంచ్ దోమకొండ, శేర్ల రాములు, జంగం గంగాధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ బాన్సువాడ చాట్ల రాజేశ్వర్ మాజీ అధ్యక్షులు పట్టణ పద్మశాలి సంఘం ప్రతినిధులుపాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా ప్రభుత్వం వేయి రోజుల పాలన విజయోత్సవ వేడుకలు




మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 1:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం 1000రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేస్తామని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ఉపాధికి మార్గం



-యూనిఫాంలు త్వరితగతిన అందించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో శ్రీ రేణుక మాత మహిళాశక్తి టైలరింగ్ సెంటర్లో జిల్లా కలెక్టర్ పరిశీలన

తంగళ్లపల్లి, సెప్టెంబర్ -01, తెలంగాణ పత్రిక.

విద్యాలయాల విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించడంతో మహిళా సంఘాల ఉపాధికి మార్గం చూపుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే బాధ్యతను మహిళా సంఘాలకు ఇవ్వగా, జిల్లాలో ఆ ప్రక్రియ కొనసాగుతున్నది.తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో శ్రీ రేణుక మాత మహిళాశక్తి టైలరింగ్ సెంటర్లో యూనిఫాంలు మహిళా సంఘాల సభ్యులు కుడుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ప్రతి మహిళా రోజూ ఎన్ని యూనిఫాంలు కుడుతారు ? ఎంత ఆదాయం వస్తుంది. అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తంగళ్లపల్లి మండలంలోని మొత్తం 43 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3,560 విద్యార్థినీ విద్యార్థులకు 2 జతల చొప్పున ఏకరూప దుస్తులు 4 కేంద్రాల ద్వారా 28 మంది మహిళా సంఘాల సభ్యులతో కుట్టిస్తున్నామని, వీటి ద్వారా రూ.5,34,000 మొత్తం ఆదాయం సమకూరనుందని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో యూనిఫాంలు కుట్టించే బాధ్యత అప్పగించిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు త్వరితగతిన యూనిఫాంలు పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పనిని పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన, సంస్కృతి మేళ






ముధోల్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న రాష్ట్రస్థాయి గణిత విజ్ఞాన సంస్కృతిక మేళ మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ సంఘటన కార్యదర్శి పాతకమురి శ్రీనివాసరావు, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి ఆకుల దినేష్ , ప్రజా ట్రస్ట్ చైర్మన్, బిజెపి నాయకులు మోహన్ రావు పటేల్ హాజరయ్యా. దీంతో జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గణిత విజ్ఞాన, సాంస్కృతిక పోటీల్లో 68 మంది ప్రథమ స్థానంలో, 68 మంది ద్వితీయ స్థానంలో గెలుపొందగా వారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు విద్యుత్ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నట్లయితే ఉన్నత లక్ష్యాలను అద్భుతంగా ఉంచవచ్చని అన్నారు. భారత దేశం ప్రగతివైపు వేగంగా పయనిస్తుందని, వికసిత్ భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ సంఘటన కార్యదర్శి పాదకమురి శ్రీనివాసరావు అన్నారు. అదేవిధంగా ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి ఆకుల దినేష్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పంటల వాటి సంరక్షణ పై క్లుప్తంగా వివరించారు. దీంతో ముగింపు కార్యక్రమం కావడంతో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం జిల్లా అధికారులు, ప్రబంధకులు, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లునిబంధనలు పాటించాలి

-కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్

కామారెడ్డి, సెప్టెంబరు01,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆటో డ్రైవర్లు బాధ్యతారాహిత్యంగా వాహనాలు నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కామారెడ్డి డీఎస్పీ మధు సుధనసూచించారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో మంగళవారం కామా రెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ నరహరి మాట్లాడుతూ..ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ ఉండాలని,డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించి,ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని తెలిపారు.రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం,డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం లాంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అపరిచిత ఫోన్ కాల్స్, మోసపూరిత లింక్‌ల పట్ల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. సమాజంలో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు లేదా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ గౌడ్, ఆటో డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిబంధనలు పాటిస్తూ పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## పాడి డైరీతో యువత స్వయం ఉపాధి పొందాలి..

## నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

రాయితీ రుణాలను పొందుతూ యువత స్వయం ఉపాధి పొందాలని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని కోమటి రెడ్డి విజేందర్ రెడ్డి పాడి డైరీని మంగళవారం నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు సందర్శించారు పియం ఈజిపి పథకం ద్వారా కేడీసీసీ బ్యాంకు నుండి ఋణం పొంది డైరీ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొండూరు అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి పొందుతూ మిగతా వారికి ఆదర్శంగా అభివృద్ధి చెందాలన్నారు. వీరితో ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లింగన్న గారి దయాకర్ రావు ఉన్నారు.

## తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యునికి సన్మానం



కామారెడ్డి సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి రక్తదాతల సమూహం , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ఫార్మ కౌన్సిల్ బోర్డులో రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసిన ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు,అన్నదాన కార్యక్రమాలకు చేయూతనివ్వడమే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన చిలువేరి మారుతికి తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యునిగా అవకాశం రావడం అభినందనీయమని, వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు పర్స వెంకటరమణ, ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, టాస్క్ సభ్యులు కొంక దేవేందర్ లు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిరసన

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1





శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు చేపట్టిన ఈ నిరసనలో సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పెండిం గ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో తదుపరి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో టీఆర్‌జీఈఏ సహాయ నాయకురాలు రజిని, ఆర్ఐ రాములు, జూనియర్ అసిస్టెంట్ల నాయకులు వినోద్, మండల జీపీఓ అధ్యక్షుడు ఎం.డి. జాఫర్, ఉపాధ్యక్షుడు కె. నరేష్, కార్యదర్శి రామారావు, జీపీఓలు స్వామి, సారయ్య, రాజు, తిరుపతి, నరేష్, ప్రవీణ్, భాస్కర్, శ్రీనివాస్, రమణ, శిరీష, సంపత్, రికార్డు అసిస్టెంట్ రాజు, టీఆర్‌జీఏ పింఛన్దారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

ముధోల్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మాలిక్ ఇద్రీజ్ ఖాన్, వంశీకృష్ణ, అబ్దుల్ అజీజ్, జనరల్ సెక్రెటరీగా రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోవింద్ పటేల్, విజయభారతి, నగరం మహిరాజ్, జై భీమ్, సెక్రటరీగా రామారావు, సాయినాథ్, పోతా రెడ్డి, పాష, సభ్యులుగా విట్టల్, భోజందర్, సరోజ, లోలం మురళి తో పాటు పలువురుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సైనికులుగా .

## అదనపు కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య



ఆత్మకూరు, సెప్టెంబర్ 1: (తెలంగాణ పత్రిక):



అదనపు కట్నం కోసం భర్త వేధించడంతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గూడెప్పాడ్‌లో చోటుచేసుకుంది. సిఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన బుర్ర చందర్ సోదరి చల్లా అఖిల (24)కు ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన చల్లా ప్రవీణ్‌రెడ్డితో 2022 డిసెంబర్ 4న వివాహం జరిగింది. వీరికి కుమారుడు అధిక్‌రెడ్డి ఉన్నాడు. అదనపు కట్నం రూ.50 వేలు ఇవ్వాలని భర్త వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 31న భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 1న ఉదయం 7.30 నుంచి 8.40 గంటల మధ్య అఖిల ఇంట్లో ఉరేసుకుని మృతి చెందినట్లు సిఐ సంతోష్ తెలిపారు. ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి





**-మానవీయ కోణంలో సేవలు అందించాలి**
**-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
**-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు**
**-సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో సమీక్ష సమావేశం**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -01

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ జిల్లా పర్యటనకు రాగా, జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె స్వాగతం పలికి.. పుష్పగుచ్చం అందజేశారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు. లిజిల్లా కలెక్టర్ కు అభినంద నలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సేవలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు. జిల్లా కలెక్టర్ అందరికీ ఒకే న్యాయం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు, ఇతర శాఖల అధికారుల సేవలను అభినందించారు.లికామన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంలిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు క్షేత్రస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయా ల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, ప్రతి రోజూ కామన్ మెనూ అమలు చేస్తూ విద్యా బోధన సాగిస్తున్నా మన్నారు. అన్ని విద్యాలయాల్లో ప్రత్యేక అధికారులను నియమించి తనిఖీ చేయిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేసేలా చూస్తున్నామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటిక పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థు లందరికీ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాల ఆర్థిక సహకారం, అంబేద్కర్ ఓవర్సీస్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ మహేశ్ బి గితె మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు తెలియజేశారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. వివిధ దశల్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం కలిగేలా చూస్తామని అన్నారు. కేసుల దర్యాప్తు పారదర్శకంగా చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వివరాలు వెల్లడించారు. ఎస్ డీ ఎఫ్ కింద ఎస్సీలకు 169 పనులు అంచనా వ్యయం రూ. 4 కోట్ల 29 లక్షలు, ఎస్టీ లకు 38 పనులు అంచనా వ్యయం రూ. 89 లక్షలతో పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది మొత్తం 32 అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయని పోలీస్ శాఖ అధికారులు వివరించారు.జిల్లాలో ఎస్సీ 09 ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 337 మంది బాలురు, 80 బాలికలు, మూడు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 106 మంది బాలురు, 179 మంది బాలికలు చదువుతున్నారని తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో 97మంది అభ్యర్థులు ఉన్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 1330, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.1540, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.2100 డైట్ చార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే కాస్మొటిక్ చార్జీలు దాదాపు మూడు ఇంతలు పెంచిందని వెల్లడించారు.ఎస్టీ ఆశ్రమ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో కలిపి 85 బాలురు, 63 మంది బాలికలు ఉన్నారని వెల్లడించారు. టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ లో స్కూల్, కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో కలిపి 3527 మంది ఎస్సీ విద్యార్థులు, 245 మంది ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు.ఎస్టీ ఆశ్రమ పాఠశాలల్లో 85 మంది, పోస్ట్ మెట్రిక్ విద్యాలయంలో 63మంది, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో 63 మంది ఎస్సీలు, 2081 మంది ఎస్టీలు చదువుతున్నారని వివరించారు.90 శాతం సబ్సిడీ పై 89 ఈవీ టూ వీలర్లు, 70శాతం సబ్సిడీ పై త్రీ వీలర్లు 46, 100 శాతం సబ్సిడీ పై 10 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, 80శాతం సబ్సిడీ పై ఒక్కొకరికి 2 గేదెలు 49 యూనిట్లు అందించే ప్రక్రియ కొనసాగుతున్నదని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న వెల్లడించారు.ఎస్టీ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 61 మందికి రూ.17,82,000, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ 871 మందికి రూ. రెండు కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ కింద జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు 2,315 మంది ఎస్సీలు, 436 మంది ఎస్టీలకు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. టీ ప్రైడ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీలకు 233 యూనిట్లకు రూ.6 కోట్ల 90 లక్షలు, ఎస్టీలకు 76 యూనిట్లకు రూ.2కోట్ల 66 లక్షలు మంజూరు అయ్యాయని వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కులాంతర వివాహాలు చేసుకున్న 44 మంది జంటలకు 2,50,000 వేల చొప్పున రూ. 1,10,00,000 బడ్జెట్ మంజూరు అయిందని తెలిపారు.జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లు 5 నిర్మాణాలు రూ 2 కోట్ల 25 లక్షలతో పనులు చేపట్టామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డిఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# గొల్లమాడ గ్రామ అభివృద్ధికి కోటి 64 లక్షల రూపాయల నిధులు

**-రెండున్నర సంవత్సరాలలో ఘణనీయమైన అభివృద్ధి సాధించాం....**

**-ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్....**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో ఘణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గారు అన్నారు మంగళవారం నర్సాపూర్ -+ మండలంలోని గొల్లమాడ గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న బీరప్ప ఆలయానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పెద్ద చెరువు మరమ్మత్తులకు 24 లక్షల రూపాయల నిధులు, గోదాం నిర్మాణానికి 30 లక్షలు, సీసీ రోడ్లు మహిళా సమైక్య భావనల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.



ఇప్పటి వరకు గ్రామానికి కోటి 64 లక్షల రూపాయలు నిధులు ఇచ్చామని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగకపోవడంతో నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. హామ్ పథకంలో రోడ్లకు నిధులు తేవడం జరిగిందని, కుంటాల నుండి గొల్లమడ వరకు రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల నిధుల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. కళ్యాణ మండపంలో వంటశాల భోజనశాల కోసం, వి బి జి రామ్ జి పథకంలో నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శివాలయ నిర్మాణానికి నిధులు అడగగా, ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని సంబంధిత ఫండ్ కడితే త్వరలోనే మంజూరు చేయిస్తానని చెప్పారు. గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని త్వరలో అధికారులను గ్రామానికి పంపించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు వారి వద్దకు వెళ్లి మున్నూరు కాపు సంఘ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల సీనియర్ నాయకులు , అధికారులు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16లోగా సమర్పించాలి

**-నో మ్యాపింగ్, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నోటీసులు జారీ**

**-జిల్లాలో ఇప్పటివరకు 1,49,194 నోటీసులు జనరేట్ చేయగా, అందులో 58,313 నోటీసులు ఓటర్లకు అందజేత**

**-నోటీసు జారీ చేసిన 7 రోజుల అనంతరం ఈఆర్ఓల ఆధ్వర్యంలో విచారణ**

**-వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ కార్యక్రమంపై అవగాహన సమావేశం**

**-అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక )

సర్ కార్యక్రమంలో భాగంగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16 వరకు సమర్పించవచ్చని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు.?మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. సర్ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, డ్రాఫ్ట్ ఓటరు జాబితా, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, నోటీసులు, విచారణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ,డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే క్లెయిమ్‌లు, అభ్యంతరాలన్నింటినీ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఓటరు పేరు కూడా జాబితాలో లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.?నో మ్యాపింగ్, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా



ఇప్పటివరకు మొత్తం 1,49,194 నోటీసులు జనరేట్ చేయగా, అందులో 58,313 నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు వెల్లడించారు. నోటీసు జారీ చేసిన తేదీ నుంచి ఏడు రోజుల అనంతరం సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆధ్వర్యంలో విచారణ నిర్వహిస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత గడువులోగా విచారణకు హాజరై తమ ఓటు హక్కుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు.?ఓటు హక్కును క్లెయిమ్ చేసుకునే సమయంలో భారత ఎన్నికల సంఘం ఆమోదించిన 11 రకాల పత్రాల్లో ఒకదాన్ని ఆధారంగా సమర్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటరు పుట్టిన తేదీకి సంబంధించిన నిబంధనల ప్రకారం అవసరమైన సందర్భాల్లో తల్లిదండ్రులకు సంబంధించిన రికార్డులు, ఆధార పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.?డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఓటరు తన పేరు, వయస్సు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని, వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా, పేరు జాబితాలో లేకపోయినా, అర్హత లేని పేరు ఉన్నట్లు గుర్తించినా నిర్దేశిత విధానంలో క్లెయిమ్, అభ్యంతరాన్ని సమర్పించాలని తెలిపారు. సర్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందించాలని, నోటీసులు అందుకున్న ఓటర్లకు విచారణకు హాజరయ్యే విధానం, సమర్పించాల్సిన పత్రాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ పరిధిలోని ఓటర్లకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల పేర్లు నమోదు అయ్యేలా, అవసరమైన సవరణలు జరిగేలా తమ సూచనలు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం సమర్పించాలని ,?క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ అనంతరం వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి, అవసరమైన చోట విచారణ నిర్వహించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్లు సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలని, అవసరమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16లోగా సమర్పించాలని,?ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.?ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు విజయ్, ఐటి టెక్నికల్ కిరణ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బీ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి



**-అన్ని మండలాల్లో జరుగుతున్న రహదారి పనులను వేగవంతం చేయాలి**

**-పనుల నాణ్యతలో రాజీ లేకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి**

**-ఆర్అండ్‌బీ పనుల పురోగతిపై ఏఈలు, డీఈలతో సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్-01 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్అండ్‌బీ శాఖ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో జరుగుతున్న రహదారులు, భవనాలు, ఇతర ఆర్అండ్‌బీ పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనులు ప్రారంభం కానివి, వివిధ దశల్లో ఉన్నవి, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న అన్ని ఆర్అండ్‌బీ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.నిబంధనల ప్రకారం పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి పనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి మండలంలో చేపడుతున్న ఆర్అండ్‌బీ పనులకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో కూడిన రహదారులు, భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈ ఈ భావ్ సింగ్,ఏఈలు, డీఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనగణనలో బీసీలను లెక్కించకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం..లింగంగౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబరు 1:(తెలంగాణ పత్రిక):-

బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వశీ యొక్క నిర్లక్ష వైఖరి సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారశీలోకి రాగానే బీసీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి తీరా కులగణన జరుగుతున్న ఈ సమయంలో అస్పష్టంగా అశాస్త్రీయంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అందులో 40 ప్రశ్నలు పొందుపరిచిందని అందులో మీరు ఎస్సీ నా ఎస్టీ నా అని అడిగారు కానీ మీరు ఓబిసి కి చెందిన వారిని అని మాత్రం అడగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా బీసీ జాబితా ప్రకటించి కులాలకు ఒక కోడ్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, రాంబాబు యాదవ్, బంటు సైదులు, తాడూరీ సైదులు, పాల్గొన్నారు.

## మెను ప్రకారం పౌష్టికాహారం అందించండి



తానూర్:01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీచేశారు.వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు.కేజీబీవి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు, బోధనపై ఆరా తీశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గణితం బోధించారు. ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన వారికి పెన్నులు బహుమతిగా ఇచ్చి అభినందించారు. కలెక్టర్ వెంట డీఈవో డి. భోజన్న, ఎంఈవో నరేందర్, ఎంపీడీవో శ్రీధర్, ఎమ్మార్వో మహేందర్ నాథ్,ఎంపీవో అమీర్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావ్ పటేల్, తదితరులు ఉన్నారు.

## శంకరపట్నం పీహెచ్‌సీలో ఘనంగా ఆశా డే వేడుకలు

**-పాటలతో మైమరిపించిన ఆశా కార్యకర్తలులి**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1



శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) మంగళ వారం 'ఆశా డే' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను ప్రతిబింబించేలా పలువురు కార్యకర్తలు ఆలపించిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో, ప్రజలకు ఆరోగ్య సూచనలు చేస్తూ నిత్యం అందుబాటులో ఉండడంలో వారి పాత్ర ప్రశంసనీయమని అధికారులు కొనియాడారు. అనునిత్యం విధి నిర్వహణలో నిమగ్నమయ్యే కార్యకర్తలు, వేడుకల్లో భాగంగా తమ కష్టసుఖాలను మరిచి ఆటపాటలతో సంతోషాన్ని పంచుకున్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో ఆశా కార్యకర్తల సేవలు వెలకట్టలేనివని అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ విజేందర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు అనిల్, సరోజినీదేవి, టీబీ కోఆర్డినేటర్ రాజబోసు, ఎన్‌సీడీ సిబ్బంది, ఏఎంసీ ప్రతినిధులు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


# మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామకం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రములో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ల నిర్మాణంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట రవి మాదిగ పర్యవేక్షణలో మంగళవారం రోజున మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను నియమించారు మండల ఇన్చార్జ్ బరుకుటం తిరుపతి అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా తుడుం ప్రశాంత్ మాదిగ అధికార ప్రతినిధి గుండెల్లి కిరణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి చింతల అనిల్ మాదిగ కార్యవర్గ సభ్యులు రాగపురం వెంకటేష్ మంగలి బాలరాజు రావర్తి లక్ష్మణ్ పొందుర్తి సత్తయ్య దుబ్బాక మల్లేశం బంజర రాజు రామడుగు దేవరాజు పల్లె బాలరాజు పుల్లూరి రాజశేఖర్ విరిగి ప్రవీణ్ రాపర్తి బాబు వేల్పుల శేఖర్ జలిగం రాజశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎమ్మెస్ పి మండల అధ్యక్షునిగా గుండెల్లి బాలరాజు మాదిగ అధికార ప్రతినిధిగా కత్తుల బాబు మాదిగ ను ఎన్నుకున్నారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు కానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా కన్వీనర్ ఎనగందుల బిక్షపతి మాదిగ టౌన్ అధ్యక్షులు గొల్లపల్లి తిరుపతి ఇరిగి ప్రవీణ్ ఎర్రోళ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు హామీలు ఇచ్చి అమలు చేయలేదు

**-టిఆర్ఎస్ దోమకొండ మండల నాయకులు**



**కామారెడ్డి, సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు , కార్యకర్తలతో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో ఆరు గ్యారెంటీలు,420 హామీలు అంటూ అధికారంలోకి రావడం జరిగింది.ఆనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో 6 గ్యారంటీల హామీ అమలు చేస్తామని చెప్పడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు (1000) అవుతున్నా ప్రజలను మభ్యపెట్టి, నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 మోసాలపై బీఆర్ఎస్ పార్టీ సెప్టెంబర్ 2 వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పోరుబాట పట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాన్ని ఇవ్వడం జరిగింది. వారి ఆదేశానుసారం కామారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నగారు కామారెడ్డి నియోజకవర్గంలో సెప్టెంబర్ 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. కావున దోమకొండ మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు రేపటినుండి వారం రోజులపాటు ఇట్టి కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామా ల ముఖ్య నాయకులు సర్పంచులు,ఉప సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకటనలే తప్ప పాలన చేతకాని ప్రభుత్వం. బిఆర్ఎస్ నాయకులు

**ఓదెల సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక**



ప్రకటనలే తప్ప పాలన చేతకాని ప్రభుత్వమని ఇచ్చిన ఆర్ గ్యారంటీలు 420 హామీల పై మంగళవారం ఓదెల మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మండల యువజన నాయకుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రెస్మీట్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని. అసమర్థ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం హస్తవ్యస్తంగా తయారైందని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి. కాలయాపనతో కాలం వెల్లదీస్తున్నారని నిలదీశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు మహిళలకు నెలకు రు " 2500/- హామీ 33 నెలలకు రు "82500/-బాకీ ఉన్నారని అదేవిధంగా ,వృద్ధులకు /బీడీ కార్మికులకు పెన్షన్ నెలకు రు" 4000/- హామీ 33నెలలకు రు"66,000/-హామీ 3,దివ్యంగులకు పెన్షన్ నెలకు రు"6000/- హామీ 33 నెలలకు రు"66000/- బాకీ 4,కల్యాణలక్ష్మి /షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిలకు తులం బంగారం 5,విద్యార్థినులకు స్కూటీ బాకీ 6, ఫీజు రియింబర్స్ మెంట్ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు రు"12,000 కోట్లు బాకీ 7, రైతు భోరోసా 4ఎకరాల రైతుకు రు "1,02,000/- బాకీ రుణమాపి రు"2,00,000/- బాకీ 8, వరి పంటలకు 500 బోనస్ ప్రతి ఎకరాకు రు"12,500 హామీ ఆరు పంటలకు ప్రతి ఎకరాకు రు"75,000/- బాకి 9,రైతు కూలీలకు (ఉపాధి హామీ)సంవస్సరానికి రు"12,000/-హామీ 2 సంవస్సరాలకు రు"24,000/-బాకీ 10,నిరుద్యోగ భృతి 33 నెలలకు రు"1,32,000/- బాకీ 11,విద్య భరోసా కార్డు విద్యార్థులకు రు"5,00,000/- బాకీ 12,ఆటో కార్మికులకు సమస్సరానికి రు"12,000/- హామీ 2 సంవస్సరాలకు రు "24,000/- బాకీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఓదెల గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్ మాజీ ఉపసర్పంచ్ తీర్థల కుమార్ మాజీ మార్కెట్ డైరెక్టర్ బోడకుంట నరేష్ చింతం మొగిలి గడ్డం శ్యామ్ కుమార్ బోయ సదానందం రాచర్ల కుమార్ ఎల్లా స్వామి రౌతు జలపతి లడ్డు గుండేటి మధు పిట్టల అరుణ్ మద్దెల శ్రీను బినవేణి పారశురాం ఎండీ సర్వర్ మోటం అశోక్ పాల్గొన్నారు.

# అబ్కారి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

**-ఈత మొక్కలు నాటి వాటి ప్రాధాన్యత పై అవగాహన కల్పించిన ఎక్సైజ్ అధికారులు**

**తెలంగాణ పత్రిక, దమ్మపేట, సెప్టెంబర్ 01**







ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కోమల చెరువు కట్టపై మంగళవారం మొక్కలను నాటిన దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు ఉపాధి హామీ కూలీలు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ హలవత్ బిచా నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక గీత కార్మికుల జీవనోపాధిని పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రతీ సంవత్సరం తాటి, ఈత, ఖర్జూరం మొక్కలను వర్షకాలంలో నాటే కార్యక్రమం చేపడుతామని తెలియజేశారు. సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ గీత కార్మికుల జీవన వృత్తి అయిన కల్లు తీసే చెట్లను పెంచి భవిష్యత్తులో గౌడ కుల వృత్తి నమ్ముకున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా చెరువు కట్టలపై ఈత, తాటి చెట్ల వేళ్లు బలంగా పాతుకు పోవడం వలన చెరువు కట్టలు కోతకు గురికాకుండా బలంగా ఉంటాయి అన్నారు. వన మహోత్సవం లో భాగంగా పచ్చదనాన్ని పెంచే మొక్కలను సంరక్షించడం మన పర్యావరణానికి మరియు మన మనుగడకు ఎంతో అవసరం అన్నారు. గ్రామస్తులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ మొక్కలను నాటడం తో పాటు వాటిని సక్రమంగా సంరక్షించి, పెద్దవిగా పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి అన్నారు, చెరువు కట్ట పై మొక్కలు పెరగడానికి పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలి అని పంచాయతీ సిబ్బందికి, అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, రామభద్రం, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, మధు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, ధర్మసోతు నరేష్, అన్నవరపు నాగేంద్రరావు, పర్సా రామేశ్వరరావు, ఆబ్కారీ సిబ్బంది రాణా, పంచాయతీ సిబ్బంది వెంకటేష్, సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సాలోజిపల్లి గ్రామంలో రీసర్వే సాధా బైనామభూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-సెక్షన్ 22ఏ పరిధిలోని భూములకు సంబంధించి మండల, గ్రామాల వారీగా సమగ్రంగా పరిశీలించి వాస్తవమైన, ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు**

**టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01.**





మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని సాలోజి పల్లి గ్రామంలో భూముల రి సర్వే ను ఏడి ల్యాండ్ సర్వేర్ కిషన్ తో కలిసి పరిశీలించారు. భూములు రీ సర్వే, భూ భారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పరిష్కారంపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను సెక్టార్, గ్రామాల వారీగా ప్రొఫార్మాలో సిద్ధం చేయాలని సూచించారు. డిసెంబర్ 2025 నాటికి సెక్షన్ 22ఏ కింద ఉన్న 1ఏ, 1బీ, 1సీ, 1డీ తదితర కేటగిరీల భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, 2016, 2021 సంవత్సరాల్లో సిద్ధం చేసిన డేటాతో సరిపోల్చాలని తెలిపారు. మండల, గ్రామాల వారీగా భూముల విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటికి గల కారణాలను గుర్తించి, అవసరమైన సవరణలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న పాత డేటాను సేకరించి, ప్రస్తుత వివరాలతో పోల్చి పూర్తి స్థాయి నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు పూర్తికాని ల్యాండ్ రికార్డుల సవరణలు, ప్రతిపాదనలు, నివేదికల తయారీ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చిన అంశాలకు సంబంధించి నిబంధనల ప్రకారం ప్రొఫార్మాలు సిద్ధం చేసి, తహసీల్దార్, ఆర్డీవో, రెవెన్యూ అదనపు కలెక్టర్ సంతకాలతో సమర్పించాలని తెలిపారు.ఫారెస్ట్ భూములు, సిలింగ్ భూములు, ప్రభుత్వ భూములు , దేవాదాయ భూములు , వక్ఫ్ బోర్డు భూములు, శిఖం భూములు , అసైన్డ్ భూములు సాగునీటి ప్రాజెక్టులు, భూములకు సంబంధించి భూముల వాస్తవ స్వభావాన్ని పరిశీలించాలని, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్, అవార్డుల వివరాలను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ, వ్యవసాయేతర కేటగిరీలను నిబంధనల ప్రకారం నిర్ధారించాలని సూచించారు. రీ-సర్వే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వేకు సంబంధించిన శిక్షణ పొందిన లైసెన్స్డ్ సర్వేయర్లు, జీపీఓలను సమన్వయం చేసుకుంటూ రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. భూ సర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి వారం భూ సర్వే పనులపై సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 30వ తేదీ నాటికి భూములకు సంబంధించిన యాక్షన్ ప్లాన్పై పూర్తి వివరాలతో కూడిన నివేదికలను ప్రతి మండల తహసీల్దార్ జిల్లా కలెక్టర్కు సమర్పించాలని ఆదేశించారు. భూ రికార్డుల సవరణలు, 22ఏ భూముల పరిశీలన, రీ-సర్వే, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వర్గీకరణ తదితర అంశాలను సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. 22ఏ భూముల డేటాలో ఎలాంటి తప్పులు, వ్యత్యాసాలు లేకుండా వాస్తవ వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా అన్ని మండలాల అధికారులు సమన్వయంతో పూర్తి వివరాలతో కూడిన నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక.**




రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహార పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం నాడు ప్రారంభించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి, వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలసి ఆయన కూడా అల్పాహారం భుజించారు . సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థులు ఉదయాన్నే ఆకలితో పాఠశాలకు రాకూడదని, వారంతా ఆరోగ్యకరమైన పోషకాహారంతో ఉత్సాహంగా ఉండి చదువుకోవాలనే ఉన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి: టీజీఈ జేఏసీ డిమాండ్

-భద్రాద్రి కొత్తగూడెం ఐడీఓసీ వద్ద ఉద్యోగుల నల్ల బ్యాడ్జీల నిరసన
-సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

కొత్తగూడెం (కలెక్టరేట్): సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక





కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూూ)ను తక్షణమే రద్దు చేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రతనిచ్చే పాత పెన్షన్ విధానాన్ని (ూూ) పునరుద్ధరించాలని టీజీఈ జేఏసీ (ు+జుజీూజ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. "పెన్షన్ విద్రోహ దినం" సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ (×ణూజ) ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, జీవితాంతం సేవ చేసిన ఉద్యోగికి లభించే హక్కు మరియు సామాజిక భద్రత అని స్పష్టం చేశారు. మార్కెట్ ఆధారిత సీపీఎస్ విధానం వల్ల రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగుల జీవితాలు అనిశ్చితిలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలక్షన్ హామీ నిలబెట్టుకోవాలి: రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన సీపీఎస్ రద్దు హామీని ప్రభుత్వం తక్షణమే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఈ విషయంలో పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పీఆర్సీ (ూ=జ) అమలు, పెండింగ్ డీఏల (ణూ) విడుదల, మెరుగైన ఈహెచ్ఎస్ (జుూ) ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. రాబోయే ఉద్యమ కార్యాచరణ: ఉద్యోగుల హక్కుల సాధన కోసం టీజీఈ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన దశలవారీ ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, వెస్లీ, లాల్ మహమ్మద్, తుక్కాని శ్రీనివాసరెడ్డి, హరిలాల్, లక్ష్మణ్ నాయక్, వనమా శ్రీనివాసరావు, డి.వి. దినేష్, కృష్ణయ్య, దస్రు, రాణి, రమేష్, కామేశ్వరరావు, విజయలక్ష్మి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# సీ.సీ కెమెరాల ఏర్పాట్లను పర్యవేక్షించిన సీ.ఐ నాగరాజు

-సీ.సీ కెమెరాలతో నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన భద్రత
-ఎస్.ఐ రాజేష్

తెలంగాణ పత్రిక/దమ్మపేట (సెప్టెంబర్ 01)





దమ్మపేట మండల కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు సీ.సీ కెమెరాల ఏర్పాటు సి.ఐ నాగరాజు, ఎస్.ఐ రాజేష్ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ను సీసీ కెమెరాల ఏర్పాటుకు పంచాయతీ నిధులు సమకూర్చాలి అని తెలియచేయగా మంగళవారం జరుగుతున్న సీసీ కెమెరా ఏర్పాట్లను స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పోలీస్ అధికారులు పరిశీలన చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా రికార్డు చేసే నైట్ విజన్ మరియు అధునాతన కెమెరాలను ఏర్పాటు చేయాలని టెక్నీషియన్ శ్రీరాముల శరత్ ని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు సీ.సీ కెమెరాలను దొంగలు, ఆకతాయిలు ధ్వంసం చేయకుండా కాపాడుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావాలి అని, దాతలు ఎవరైనా ఉంటే తమకు తెలియచేయాలి అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, మార్గాలలో మొదలు, చివర కెమెరాల ఏర్పాటు ఉండాలి అన్నారు. వ్యాపారులకు సీసీ కెమెరాల ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. నేరగాళ్లలో భయం ఏర్పడి దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గుతాయి అన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన లేదా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు, నిందితులను గుర్తించడానికి రికార్డు అయిన ఫుటేజ్ లు కీలక ఆధారాలుగా ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి గ్రామస్తులు అత్తిలి శ్రీనివాసరావు, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, గవర రాంబాబు, సున్నం శ్రీనివాసరావు, సంకు రమేష్, ముక్కు శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో గర్జించిన భద్రాద్రి సిపిఐ: 'బద్లావ్ జరూరి హై' ర్యాలీతో సమరశంఖం

కొత్తగూడెం / (న్యూ ఢిల్లీ: సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక)




కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఆ పోరాటాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రేణులు ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు. దేశంలో పాలనా మార్పు రావాలనే ప్రధాన నినాదంతో 'బద్లావ్ జరూరి హై' పేరిట న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి 500 మందికి పైగా సిపిఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజలు తరలివెళ్లారు. అజ్మీరీ గేట్ సెంటర్ నుంచి రాంలీలా మైదానం వరకు నిర్వహించిన భారీ ప్రదర్శనను సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు.

**ర్యాలీ ముఖ్యాంశాలు:**

ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపాటు: కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు మరియు మహిళల హక్కులను కాలరాస్తున్న పాలకుల తీరును ఎండగట్టేందుకే ఈ మహా గర్జన నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యమాల ఉధృతి: రాంలీలా మైదాన సభ ఒక ప్రారంభం మాత్రమేనని, ఇక్కడి పోరాట స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కంచర్ల జమలయ్య, బి. పూర్ణచంద్రరావు, మువ్వ వెంకటేశ్వరరావు, చంద్ర నరేంద్ర కుమార్, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శులు వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, డి. సుధాకర్, జక్కుల రాజబాబులతో పాటు పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా దైవ సేవకుల కమిటీ సమావేశం

-క్రైస్తవుల స్మశానవాటిక సమస్యను త్వరలో పరిష్కరిస్తాం: డిప్యూటీ కలెక్టర్
-స్థల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది: సర్పంచ్ పగడాల రమాదేవి

తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబర్ 1





దమ్మపేట మండల దైవ సేవకుల కమిటీ సమావేశం మండల కేంద్రంలోని అర్బన్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దైవ సేవకుల కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. స్మశానవాటిక ఏర్పాటుకు చర్యలు సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ దమ్మపేట ప్రాంతంలోని క్రైస్తవులకు ప్రత్యేక స్మశానవాటిక లేకపోవడం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చట్టపరంగా అవసరమైన చర్యలు చేపట్టి, త్వరలోనే స్మశానవాటిక ఏర్పాటు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి మాట్లాడుతూ క్రైస్తవుల స్మశానవాటిక కోసం స్థల కేటాయింపు ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందన్నారు. మరికొద్ది రోజుల్లో ప్రక్రియను పూర్తి చేసి క్రైస్తవ సోదరులకు స్మశానవాటికను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ హామీతో దైవ సేవకులు, క్రైస్తవ సోదరుల్లో ఆనందం వ్యక్తమైంది. కమిటీ ప్రతినిధుల హాజరు ఈ సమావేశంలో దమ్మపేట మండల దైవ సేవకుల కమిటీ అధ్యక్షులు టి. జేమ్స్, ఉపాధ్యక్షులు వై. యేసుపాదం, కార్యదర్శి వై. కిషోర్, సహాయ కార్యదర్శి ఎస్. ప్రసాద్, కోశాధికారి కె. కిరణ్ పాల్గొన్నారు. కమిటీ పెద్దలు వై.సి.హెచ్. దేవయ్య, ఎస్. సువర్ణకుమార్, ఎల్. యెషయా, వి. విజయ్‌కుమార్, ఆర్. ప్రభాకర్, ఆర్. యేసురాజు, కార్యవర్గ .సభ్యులు క్రీస్తుదాసు దాసు, జాన్ విక్టర్, వై. అబ్రహం, సామాజిక మాధ్యమాల సమన్వయకర్త ఎస్. శ్యామ్ బాబుతో పాటు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల దైవ సేవకుల కమిటీ ఆధ్వర్యంలో క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు.

# సీపీఎస్ విధానంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాట

-సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కామారెడ్డి శాఖ డిమాండ్



కామారెడ్డి, సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయడంలో ఉద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కామారెడ్డి శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్లో ఉద్యోగులు మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి పెన్షన్ విద్రోహ దినం పాటించారు. ఉద్యోగుల నిరసనకు అదనపు కలెక్టర్లు విక్టర్, గిరి మద్దతు తెలిపారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 10న హైదరాబాద్ లో మహా ధర్నా నిర్వహించనున్నామని, ఈ ధర్నా చరిత్రాత్మక ఘట్టంగా మిగలబోతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మేనిఫెస్టోను కేవలం ఓట్లు దండుకోవడానికి కాకుండా అకౌంటబిలిటీతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒక సీఎం ఇచ్చిన హామీని అమలు చేయకుంటే ఎలా అని ప్రశ్నించారు. సీపీఎస్ పై ఇప్పటివరకు కమిటీ కూడా వేయలేదని, తాము దాచుకున్న డబ్బులు కూడా ఇవ్వకుంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. లాబీయింగ్ ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 10నాటి ధర్నాను ఉద్యోగ సంఘాల నాయకత్వం వాయిదా వేసేందుకు సిద్ధమైనా కిందిస్థాయి ఉద్యోగులు సిద్ధంగా లేరన్నారు. రాజ్యాంగం ప్రకారం రావాల్సిన హక్కులను మాత్రమే తాము అడుగుతున్నామని తెలిపారు. పీఆర్సీ కమిటీ వేసి మూడేళ్లు అవుతున్నా ఇంకా అమలు చేయలేదని, వెంటనే పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన లైబ్రరీని ప్రారంభించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

-లైబ్రరీని యువత సద్వినియోగం చేసుకోవాలి
-ఎంతో కష్టపడి సోనాల మండలాన్ని సాధించాం
-చేయి చేయి కలిపి సోనాలను అభివృద్ధి చేసుకుందాం




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

సోనాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుస్తక పఠన కేంద్రం (లైబ్రరీ) మరియు పోస్ట్ ఆఫీసు భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. లైబ్రరీను యువత సద్వినియోగం చేసుకోవాలని, యువత చెడు వ్యాసనాల నుండి కాపాడటానికి లైబ్రరీ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత లైబ్రరీలో పుస్తకాల ద్వారా జనరల్ నాలెడ్జ్ పొందగలుగుతారని అన్నారు. అనవసరమైన అలవాట్ల నుంచి దూరంగా, లైబ్రరీ లో ఎక్కువ సమయం కేటాయించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, స్థానిక సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ సోనాల పట్టణ అధ్యక్షులు చిన్నయ్య గార్లతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంసన్‌పల్లిలో రేపు భూభారతి భూముల రీ-సర్వేపై గ్రామసభ

దుద్యాల సెప్టెంబర్ 1(తెలంగాణ పత్రిక):



దుద్యాల మండలం హంసన్‌పల్లి గ్రామంలో భూభారతి భూముల రీ-సర్వేకు సంబంధించి రేపు ఉదయం 10:30 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నారు. గ్రామంలోని గ్రామకంఠం, వ్యవసాయ భూములకు సంబంధించిన సర్వే నంబర్లను పరిశీలించి, రీ-సర్వే ప్రక్రియకు అవసరమైన వివరాలను సేకరించనున్నారు. దుద్యాల తహసీల్దార్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఈ గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, హద్దులు, ఇతర వివరాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించడంతో పాటు రీ-సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను తెలుసుకునేందుకు గ్రామసభ ఉపయోగపడనుంది. సంబంధిత భూముల యజమానులు, రైతులు గ్రామసభకు హాజరై తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామస్థులు సహకరించాలని అధికారులు కోరారు.

## డబల్ బెడ్ రూములను ఖాళీ చేయమనడం సరి అయింది కాదని తీవ్రంగా ఖండించిన సిపిఐ పార్టీ



ఓదెల సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక

ఓదెల మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ రూములో ఉన్న 64 కుటుంబాలను ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఖాళీ చేయమనడం హేమమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో 10 సంవత్సరాలు కాలయాపన చేసిందని అదేవిధంగా ఈ ప్రభుత్వం కూడా కాలయాపనతో కొనసాగుతుందని దగ్గర దగ్గర 15 సంవత్సరాలు కావస్తున్నా డబల్ బెడ్ రూమ్ ఉరుములు అరులైన లబ్ధిదారులకు ఇప్పటివరకు ఇవ్వలేకపోయిందని అంతేకాకుండా వాటికి మౌలికమైన సదుపాయాలు మీరు కరెంటు డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటివరకు కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు డబల్ బెడ్ రూమ్ లా పేరుతో అనేక కోట్ల రూపాయలు పెట్టి పేదవాళ్ల కోసం కడుతున్నామని చెబుతున్నారు తప్ప వాటి నిర్మాణం చేసి ఇన్ని రోజులు అయినా కూడా ఒక్క పేదవాడికి కూడా ఇవ్వకపోవడం బాధాకరమని దీనివల్ల ప్రభుత్వం మీద అనేకమైనటువంటి ఆర్థిక భారం పడుతుంది తప్ప ఏ ఒకరికి కూడా న్యాయం జరగడం లేదని మండిపడ్డారు అంతేకాకుండా ఎక్కడ ఎలాంటి సౌకర్యం లేని కొంతమంది నిరుపేదలు అందులో నివసిస్తుంటే తక్షణమే ఖాళీ చేయమనడం సరి అయినటువంటి పద్ధతి కాదని వర్షాకాలం ఉన్నందున అందులో నివసిస్తున్న 64 కుటుంబాలను ఖాళీ చేయకుండా కొన్ని రోజులు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్యాయంగా వాళ్లను రూములను ఖాళీ చేయిస్తే సిపిఐ పార్టీ తరఫున భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన సర్పంచ్



కామారెడ్డి ,సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ పోయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లానాయకులు సలీం గ్రామ సర్పంచ్ సద్విక ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్ వార్డు సభ్యులు. మహేష్ అసిఫ్ కమిటీ సభ్యులు అరుణ్ స్వామి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి వెయ్యి రోజుల ప్రజాపాలన సంక్షేమ పథకాల సంబరాలు

జగిత్యాల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో వెయ్యి రోజుల ప్రజాపాలన సంబరాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలనను పునర్నిర్మిస్తూ సంక్షేమాన్ని విస్తరిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. రైతులకు



భరోసా మహిళలకు సాధికారత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ప్రపంచ స్థాయి మౌలిక వసతుల నిర్మాణం భారీ పెట్టుబడులకు ప్రోత్సాహం భవిష్యత్తు తెలంగాణకు బలమైన పునాది వేస్తూ సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు ప్రజల ఆకాంక్షలను నిరంతరం నెరవేర్చడానికి 1000 రోజుల ప్రజాపాలన రాష్ట్ర ప్రగతిలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. సన్న బియ్యం విద్యార్థులకు డైట్ ఛార్జీల పెంపు 21వేల కోట్ల రుణమాఫీ ఉచిత బస్సు 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా 38 వేల కోట్ల కాళేశ్వర ప్రాజెక్ట్ వడ్డీ చెల్లింపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్య వైద్యం ఏటీసీ సెంటర్ లు ఇందిరమ్మ ఇళ్లు ఉచిత కరెంట్ ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్ మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్ కొత్త మోహన్ బాలముకుందం గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగులో చీడ పీడలలి యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన

ఓదెల సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక

ఓదెల మండలం పోత్కపల్లి రైతు వేదిక పరిధిలో ఆత్మ ఆధ్వర్యంలో ఆర్ పి ఎల్ శిక్షణ లో భాగంగా సమీకృత వ్యవసాయం నూతన సాగు పద్ధతులు మరియు వానకాలం పంటలపై వచ్చే చీడపీడల నివారణపై అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు కునారం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను మరియు ప్రస్తుతం ప్రధాన పంటలైన వరి పత్తి మరియు మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సిన ఎరువులు మరియు కలుపు యాజమాన్యం చీడపీడల నివారణ గురించి పలు సూచనలు అందజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమం కి విచ్చేసిన తెలంగాణ విజ్ఞాన కేంద్రం జిల్లా



కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో కత్తెర పురుగు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు ఆరుతడి పంటల వల్ల కలిగే లాభాలు గురించి పలు సూచనలు చేశారుఈ సందర్భంగా శాస్త్రవేత్త లు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో మోగి పురుగు సమస్య కనబడుతుందని దీని నివారణకు కార్ టాప్ ఏడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరానికి లేదా క్లోరాంత్రి 600 మిల్లీలీటర్లు ఎకరానికి లేదా ఐసోసైక్లోసిరం 128 మిల్లీలీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి అదేవిధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి లేదా స్పైనటోరం 0.5 మిల్లీ లీటర్ నీటికి లేదా క్లోరాంతర నీలిప్రోలు 0.4 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి పత్తిలో పచ్చ దోమ నివారణకు లోని కామెంట్ 0.3 గ్రాములు లీటర్ నీటికి లేదా ఇమిడా క్లోపరేట్ 0.25ఎశ్రీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మరియు సర్పంచ్ అంబాలసారమ్మ అలాగే సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి ఏ ఈ ఓ లు మౌనిక కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు

# మరణానంతరం నేత్రదానం చేసి మరొకరికి చూపునందిద్దాం

-కంటి వైద్యులు రవీందర్ పటేల్

కామారెడ్డి, సెప్టెంబర్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో గల రెసిడెన్షియల్ సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 41వ రక్తదాన రక్షోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ రవీందర్ పటేల్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎవరైనా మరణానంతరం కండ్లను మట్టిలో కలిపేసి వృధాగా చేయవద్దని ఒక వ్యక్తి మరణించిన తర్వాత 6 గంటల లోపు నేతదాన సేవకులకు సమాచారం అందిస్తే



వారు వచ్చి నేత్రాలను సేకరించి తీసుకెళ్తారని ఈ నేత దానం వల్ల మరొకరికి కంటి చూపును అందించే అవకాశం కలుగుతుందని ఆయన సూచించారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పెద్దలకు వివరించాలని అవయవ దానం గురించి స్పష్టంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేత్రదానం ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య సుధా, డాక్టర్ సుధాకర్ గౌడ్, ఏఎన్ఎం విజయలక్ష్మి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

ంకటాపురం. (నూగురు ) సెప్టెంబర్. 01 .
తెలంగాణ పత్రిక :

వెంకటాపురం మండల కేంద్రంలో జడ్పీ హెచ్ ఎస్. పాఠశాలలో సెప్టెంబర్ 1 ను పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం ( ఓ పి ఎస్ )ను పునరుద్ధంచాలని సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా అని దీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కల్పించే విధంగా




పెన్షన్ విధానం ఉండాలని పేర్కొన్నారు. నల్ల బ్యాడ్జీలు ధరించడం ద్వారా తమ నిరసన ప్రభుత్వానికి తెలియజేస్తూ ఉపాధ్యాయులు ఉద్యోగులు న్యాయమైన పెన్షన్ హక్కు కోసం పోరాడుతామని తెలిపారు పెన్షన్ మా హక్కు బిక్ష కాదు సిపిఎస్ రద్దు చేయాలి ఓ పి ఎస్. పునరుద్దించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి జయరాం. జెసుజాత. సిహెచ్ నరసింహారావు. జి వెంకటేశ్వర్లు. వంశి. వెంకటేష్. నాగమణి. బిక్షమని. జి రాందేవ్. హరి సింగ్. తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నల్ల బ్యాడ్జీలతో నిరసన

బొంరాస్ పేట్, సెప్టెంబర్ 1(తెలంగాణ పత్రిక):

ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం బొంరాస్ పేట్ మండల ఉన్నత పాఠశాల ఆవరణలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ నాయకులు గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాలకు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు కలిసికట్టుగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ



నిరసన కార్యక్రమంలో జీహెచ్ఎం హరిలాల్, ప్రశాంత్, గుజ్జ వెంకటయ్య, రమేష్, ముదాసీర్, నరేందర్ గౌడ్, నాణ్య నాయక్, రాజారెడ్డి, హరికాంత్, వనజ, లక్ష్మయ్య, మాధవరెడ్డి, మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, టీజీఈ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో కూడా సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

# ధ్యాన్ చందు క్రీడ ప్రస్తావనాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి సర్పంచ్

ఓదెల సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని పొత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి , సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,ఎంఈఓ వైరమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వై శ్రీనివాస్, పీడీలు హాజరయ్యా రు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ . ధ్యాన్‌చంద్ క్రీడా ప్రస్థానాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. క్రీడా మైదానంలో విద్యార్థుల సందడి నెలకొనగా, వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని నిర్వాహకులు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వై. రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తే భవిష్యత్తులో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల,



సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తదుపరి స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ వై. రమేష్ ఆకాంక్షించారు. విజయం సాధించిన క్రీడాకారులు మరింత కష్టపడి ముందుకు సాగాలని, ఆశించిన ఫలితం రాకపోయినా నిరాశ చెందకుండా మరింత సాధన చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడలో ఆసక్తితో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థుల్లో అద్భుతమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, అలాంటి ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయి నుంచే తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలని కోరారు. క్రీడా పోటీల నిర్వహణలో వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు. క్రీడాకారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ పోటీలు నిబంధనల ప్రకారం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ, ఎంఈఓ వై. రమేష్, ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, వివిధ పాఠశాలల పీడీలు, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

-రూ.5,500 జరిమానా విధించిన అదనపు జిల్లా & సెషన్స్ కోర్టు, బోధన్

కోటగిరి తెలంగాణ పత్రిక (బోధన్) సెప్టెంబర్ 01,

కొటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడైన నెనావత్ రాములు S/o లేట్ మాన్సింగ్, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి కూలీ, జల్లపల్లి ఫారం గ్రామం, పోతంగల్ మండలం అదనపు జిల్లా - సెషన్స్ కోర్టు, బోధన్ న్యాయమూర్తి డి.వరధిని మంగళవారం ఓపెన్ కోర్టులో తీర్పు వెలువరించారు.

జ.సీ.కే.115/2025, జతీ.పీ.కే.20/2025, కొటగిరి పోలీస్ స్టేషన్లో దీఎస్ సెక్షన్లు 103(1), 303(2) కింద నమోదైన ఈ కేసులో పోలీసుల దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్థవంతంగా ప్రవేశపెట్టడంతో నిందితుడిపై నేరం రుజువైంది.

నేరం రుజువు కావడంతో న్యాయస్థానం దీఎస్ సెక్షన్ 103(1) కింద జీవిత ఖైదు మరియు రూ.5,000/- జరిమానా, అలాగే దీఎస్ సెక్షన్ 303(2) కింద 3 సంవత్సరాల కారాగార శిక్ష మరియు రూ.500/- జరిమానా విధించింది. మొత్తం రూ.5,500/- జరిమానా విధించగా, రెండు శిక్షలను ఏకకాలంలో అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో చార్జిషీట్ దర్యాప్తు అధికారిగా,బ్రీఫింగ్ ఆఫీసర్‌గా R. కృష్ణ, CIP, రుద్రూర్ సర్కిల్ వ్యవహరించగా, G. శ్రీనివాస్, SIP, కొటగిరి పోలీస్ స్టేషన్ కేసును కోర్టులో సమర్థవంతంగా సమన్వయం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీ. గంగారెడ్డి న్యాయస్థానంలో కేసును సమర్థవంతంగా వాదించారు. కేసు విచారణలో బోధన్ లైజన్ ఆఫీసర్ జమీల ప్రభుచరణ్, G. భాస్కర్ చౌదరి, PC-64, అలాగే జ.ఐ.O.లు జయపాల్, PC-2935 మరియు వీ. సాయన్న, PC-165 కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహించారు. నిందితుడికి శిక్ష పడే విధంగా కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పటిష్టమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టిన దర్యాప్తు అధికారులు, బ్రీఫింగ్ ఆఫీసర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లైజన్ ఆఫీసర్ మరియు కోర్టు సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# ఘనంగా కె సి గుప్తా 107 వ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01,సూర్యాపేట:

స్వాతంత్ర సమరయోధుడు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త 107 వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కెసిగుప్తా చౌరస్తాలో జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మీ పాల్గొని కెసి గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసి గుప్త స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియాఉద్యమంలో పాల్గొన్నారని, అలాగే వాసవి క్లబ్ 9 మందితో స్థాపించారని, ఈరోజు లక్ష మందితో వాసవి క్లబ్ నడుస్తుందని వారు అన్నారు. వారు స్థాపించిన వాసవి క్లబ్ నేడు వందలాది మందిచిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య





సంఘం ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ , ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీ కాంత్, ఆర్యవైశ్య నాయకులు సింగరికొండ రవీందర్, కర్నాటి కిషన్ , చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మయ్య,కల కోట లక్ష్మయ్య, మీలా వంశీ, పోతుగంటి వెంకటేశ్వర్లు, బ్రాహ్మండ్లపల్లి మురలీధర్ , ఈగ దయాకర్ గుప్తా, రాచకొండ శ్రీనివాస్, తప్పి గాంధి, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి రమేష్, మిట్టపల్లి రమేష్, సుమన్ వెంకన్న, పబ్బతి వేణుమాధవ్, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్, శ్రీరంగం రాము,చల్లా సత్యనారాయణ, మంచాల శ్రీనివాస్ గుప్తా, వంగవీటి రమేష్, నూనె యుగంధర్, నవిలిపురి నరేందర్, వుప్పలంచు కృష్ణ, చిత్తలూరి శ్రీధర్, ఇమ్మడి శ్రీనివాస్, ఓరుగంటి లావణ్య, ఓరుగంటి లక్ష్మి , కక్కిరేణి అనిత తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ల ఉత్తర్వులు అందజేత



తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 01 మందమర్రి:

ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ ఆఫీస్ ఆర్డర్లను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ... ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు క్రమశిక్షణతో, చక్కటి ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగులు ఇటువంటి ఉన్నతమైన ప్రమోషన్లు మరెన్నో సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రమోషన్లు పొందిన వారుజూనియర్ అకౌంటెంట్స్ (టీ అండ్ ఎస్ బి నుండి 'ఎ' గ్రూప్) పోతు రమ్యసుధా, ఆకునూరి సంపత్,అసిస్టెంట్ చైర్మన్ (టి అండ్ ఎస్'ఎఫ్'నుండి 'ఈ'గ్రూప్) ఎస్.కె. తాజుద్దీన్,సిహెచ్.వెంకట కృష్ణరాజు,ఆఫీస్ అటెండెంట్ (టి అండ్ ఎస్ 'హెచ్' నుండి 'జి' గ్రూప్)సిరికొండ సీతమ్మ,ఆరుట్ల రమేష్,ప్రమోషన్లు పొందారు.ఈ కార్యక్రమంలో డిజిఎమ్ (పర్సనల్) సిహెచ్.అశోక్,ఏజిఎమ్ ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్,డిజిఎమ్ (సర్వే) బుఖ్య దేశాయ్,సీనియర్ పిఓ సురేందర్,ఆఫీస్ సూపరింటెండెంట్ (పర్సనల్) రాయలింగు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### నందికొండలో మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం

- బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01నాగార్జునసాగర్ టౌన్:

నందికొండ మున్సిపాలిటీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించిన స్థానిక బీజేపీ నాయకులను నాగార్జునసాగర్ టౌన్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య చోటుచేసుకున్న పరస్పర దాడుల నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరుల తీరును నిరసిస్తూ నందికొండ మున్సిపాలిటీకి చెందిన బీజేపీ నాయకులు మంగళవారం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్ని ంచారు. విషయం తెలుసుకున్న పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ దాడులు, దౌర్జన్యాలు మితిమీరుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు గూండాల మాదిరిగా మహిళలపై దాడులకు పాల్పడటాన్ని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని అన్నారు. నల్లగొండలో బీజేపీ నాయకుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను బీజేపీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మహిళ అని కూడా చూడకుండా అసభ్య పదజాలంతో దూషించడం, దాడి చేయడం, చంపుతామని బెదిరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.జిల్లాలో బీజేపీ బలోపేతాన్ని ఓర్వలేక పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ముందస్తుగా అరెస్టయిన వారిలో నందికొండ బీజేపీ నాయకుడు గణేష్ తంగరాజు, కొమ్ము రాందాస్, విక్రమ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పేదల పాలిట ఆపద్బాంధవం జోనా ఫౌండేషన్

-రూ.26 లక్షలతో ఉచిత అంబులెన్స్‌లు..

-రూ.1.80 లక్షలతో రెండు ఫ్రీజర్ బాక్సులు

-330 మంది నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01,సూర్యాపేట:

పేదల కష్టాల్లో అండగా నిలవడం.. ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడం.. సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జోనా ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. పేదలు, నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు ఉచిత అంబులెన్స్‌ను అందించడంతో పాటు, మృతదేహాలను భద్రపరిచేందుకు రెండు ఫ్రీజర్ బాక్సులను అందించడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ దంపతుల కుమారుడు గండూరి జోనా 6వ వర్ధంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.26 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఉచిత అంబులెన్స్‌ను, రూ.1.80 లక్షల విలువైన రెండు ఫ్రీజర్ బాక్సులను అక్షర ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు.అత్యవసర వేళల్లో అండగా..ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాలకు ఉచిత అంబులెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమయానికి వైద్య సేవలు అందక ఇబ్బందులు పడే నిరుపేదలకు ఈ సేవ ఒక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. జోనా వర్ధంతిని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా ఆయన కుటుంబ సభ్యులు సమాజం పట్ల తమ బాధ్యతను చాటుకున్నారని ప్రశంసించారు.330 కుటుంబాలకు బియ్యం పంపిణీ జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయడం కూడా అభినందనీయమన్నారు.సుమారు 330 మంది పేదలకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున సన్నబియ్యం అంద



జేసి మానవత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. పేదల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సేవా కార్యక్రమాలు కొనసాగాలి సేవాభావంతో చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని జగదీష్‌రెడ్డి ఆకాంక్షించారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు.అనంతరం ఉచిత అంబులెన్స్, రెండు ఫ్రీజర్ బాక్సులను అక్షర ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్ర మంలో ఫౌండేషన్ ప్రతినిధులు, నాయకులు, అభిమా నులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1 మిర్యాలగూడ :

మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -- ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..